



# విజయభాను





విశాఖపట్నం, శుక్రవారం 21-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 10 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రాయలసీమ ....ఉత్తరాంధ్రాపై

# ప్రభుత్వం కక్ష సాధింపు



- చంద్రబాబు నాయుడు అసమర్ధ నాయకుడు
- కడప ఉక్కు పరిశ్రమ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుంది
- నరేంద్రమోది సారధ్యంలో దేశం అభివృద్ధిలో పరుగులు తీస్తుంది
- బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

కాకినాడ : అభివృద్ధి పేరిట అధికారంలోనికి వచ్చిన తెదేపా వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్రా జిల్లాలను అభివృద్ధి పరంగా నిర్లక్ష్యం చేసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. భాజాపా రాష్ట్ర అధ్యక్షునిగి భాద్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యసమావేశం తొలిసారిగా కాకినాడలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాల్గు సంవత్సర కాలంలో రాయల సీమ ప్రాంతంలో అభివృద్ధి కేంద్రీకరణ జరుపక పోవడంతో ఆ ప్రాంతంలోని యువత ,రైతులు ,నిరుద్యోగులు వలస పోతున్నారని గాలేరే, నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ , వెలుగొంగ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి అరకొర నిధులను మాత్రమే ఇస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసమర్ధ నాయకుడని పిట్టల దొర మాటలతో కాలయాపన చేస్తున్నాడని, రాయలసీమలో 15 లక్షల ఎకరాలకు త్రాగునీళ్ళు అందిచే అవకాశం ఉన్నా గత ఎన్నికలలో తన పార్టీకి ఓట్లు వేయ లేదనే కక్షతో సీమకు తెదేపా ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ఉత్తరాంధ్రాలో ప్రధాన ప్రాజెక్టు వంశధార పేజ్2 పట్ల నిర్లక్ష్యంవలన ఉత్తరాంధ్రా ప్రజలకు తీవ్ర అన్యాం జరుగుతుందన్నారు. కడప ఉక్కు పరిశ్రమ స్థాపనకు కేంద్రానికి సహకరించకుండా రాష్ట్రం అడ్డు కొంటుందన్నారు. పులివెందులలో 2వేల7వందల ఎకరాలు పరిధిలో 750 కోట్లు ఖర్చు పెట్టి ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న ఏపీ కార్ల పరిశోధనా సంస్థను పట్టించుకోవడం లేదన్నారు. మన్యం మరణాలు, కిడ్ని వ్యాధిగ్రస్థుల వెతనలను ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

రాయల సీమ, ఉత్తరాంధ్రా సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని లేని పక్షంలో రానున్న రోజులలో ప్రజలతో కలసి భారుతీయ జనతాపార్టీ ప్రజా ఉద్యమం చేపడుతుందని 2019లో తెలుగు దేశం ప్రభుత్వం ప్రజల ఆగ్రహాన్ని ఓట్ల రూపంలో చూడబోతోందని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశల సందర్భంగా రాజకీయ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఎన్‌డిఎ సారధ్యంలోని ప్రధాని నరేంద్రమోదీ గత 4సంవత్సరాలుగా దేశంలో ప్రగతి, సంక్షేమం, రక్షణ, ఆర్థిక రంగాలలో అభివృద్ధి పరగులు తీస్తూ ఉత్తమ ఫలితాలు ఇస్తుందన్నారు.

అనేక కేంద్ర సంస్థల రంగ ఏర్పాటు పోలవరం నిర్మాణంతో పాటు పలు సంక్షేమ పథకాలద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదుకున్నందుకు భాజాపా కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ధర్మ పోరాట దీక్షలపేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చి భారీ అవినీతికి పాల్పడుతుందని కార్యవర్గం విమర్శించింది. పలు కుంభకోణాలతో పాటు రైతులు , డ్వాక్రా మహిళలను

తరువాయి 6లో..

కోహ్లి, మీరాబాయి చానులకు రాజీవ్

## ఖేల్‌రత్న

క్రీడా పురస్కారాలను ప్రకటించిన కేంద్రం



దిల్లీ: క్రీడారంగంలో అత్యున్నత పురస్కారం అయిన రాజీవ్ ఖేల్‌రత్న అవార్డు టీమిండియా సారథి విరాట్ కోహ్లీని వరించింది. 2018 సంవత్సరానికి గానూ క్రీడా పురస్కారాలను కేంద్ర క్రీడాశాఖ గురువారం ప్రకటించింది. ఈ ఏడాది కోహ్లీతో పాటు వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి ఛాను ఖేల్‌రత్నను అందుకుంటుండగా.. అథ్లెట్స్ నీరజ్ చోప్రా, హిమాదాస్, మహిళా క్రికెటర్ స్మృతి మంధానకు అర్జున అవార్డు ప్రకటించారు.

ఈ ఏడాది మొత్తం 20 మంది అర్జున, నలుగురికి ధ్యాన్‌చంద్, 8 మందికి

తరువాయి 2లో..

## అంగరంగ వైభవంగా శ్రీవారి రథోత్సవం



వార్త 2లో..

# ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం



- ఏ దేశానికి లేని యువశక్తి భారత్‌కు ఉంది
- రాష్ట్రంలో ఈ- ప్రగతి, ఈ-పరిపాలన తీసుకువస్తున్నాం
- పముఖ యూనివర్సిటీలను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం
- 2029 నాటికి దేశంలోనే ఏపీని మొదటి స్థానంలో నిలబెడతాం

జ్ఞానభేరి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విజయవాడ: నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జ్ఞానభేరి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఫైబర్ నెట్‌తో ప్రతి ఒక్క ఇంటిని నాలెడ్జ్ కేంద్రంగా చేస్తున్నాం. ప్రపంచంలో నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారత్ నుంచి ఉన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి లేని యువశక్తి భారత్‌కు ఉంది. అమెరికా కంటే ఎక్కువ ఆంగ్లం మాట్లాడేది భారతీయులే. పిల్లలను బాగా చదివిస్తే ప్రపంచాన్ని జయించే శక్తి వస్తుంది. రాష్ట్రంలో ఈ- ప్రగతి, ఈ-పరిపాలన తీసుకువస్తున్నాం. జియో ట్యాగింగ్ ద్వారా భూములను డిజిటలైజ్ చేస్తున్నాం. జియో ట్యాగింగ్ చేస్తే రికార్డులను ట్యాంపరింగ్ చేయలేరు. నాలెడ్జ్ ఎకానమీ ద్వారా చాలా దేశాలు అభివృద్ధి సాధించాయి. దేశంలో గుర్తింపు పొందిన ప్రముఖ యూనివర్సిటీలను రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం అని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర విభజన హేతుబద్ధంగా జరగలేదని. 2029 నాటికి దేశంలోనే ఏపీని మొదటి స్థానంలో నిలబెడతామని, నదుల అనుసంధానంతో 2 కోట్ల ఎకరాలకు నీళ్లిస్తామన్నారు. ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 19వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు జారీ చేశామని చంద్రబాబు తెలిపారు.

ప్రపంచంలోని ప్రతిష్టాత్మక కంపెనీలను ఏపీకి తీసుకొస్తామని, ఏపీలో నిరుద్యోగం లేకుండా చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా యువనేస్తం తీసుకొచ్చామని తెలిపారు. సివిల్ సర్వీసెస్‌కు ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తున్నామని, పేద విద్యార్థుల కోసం విదేశీ విద్యా

తరువాయి 2లో..

## పాక్ ప్రధాని ఇమ్రాన్ లేఖకు స్పందించిన భారత్

- 27న విదేశాంగ శాఖ మంత్రుల మధ్య సమావేశం
- ఉగ్రవాదంపై తన ఆందోళనను వ్యక్తంచేయనున్న భారత్



ఫైల్ ఫోటో

న్యూఢిల్లీ: పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ రాసిన లేఖకు భారత ప్రభుత్వం స్పందించింది. భారత విదేశాంగశాఖ మంత్రి సుష్మాస్వరాజ్-పాక్ మంత్రి షా మెహ్‌మూద్ ఖురేషీ మధ్య న్యూయార్క్‌లో చర్చలు ఉంటాయని స్పష్టం చేసింది. పాకిస్థాన్ నుంచి వచ్చిన అభ్యర్థనతో భారత్-పాక్ విదేశాంగ శాఖ మంత్రుల మధ్య సమావేశం ఉంటుందని భారత

తరువాయి 2లో..

## 24 న ప్రజా సంకల్ప యాత్ర 3 వేల కిమీ పైలాన్ ప్రారంభం

దేశపాత్రుని పాలెంలో పైలాన్ ప్రారంభించనున్న వై ఎస్ జగన్




విశాఖ సిటీ : వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత 269 రోజులుగా చేస్తున్న ప్రజా సంకల్ప యాత్ర ఈ నెల 24 నాటికి విజయనగరం జిల్లా కొత్తవలస సమీపం లోని దేశ పాత్రునిపాలెం గ్రామం చేరేనాటికి 3 వేల కిలోమీటర్ల మైలురాయి దాటుతుందని ప్రజా సంకల్పయాత్ర పర్యటన మార్గ నిర్వహణ కర్త తలశిల రఘురాం తెలిపారు. గురువారం నగరం లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో సాగుతున్న ఈ యాత్ర కు ప్రజలు అఖండ నీరాజనం పడుతున్నారన్నారు. వై ఎస్ జగన్ కు ప్రజల నుంచి లభిస్తున్న ప్రజాదరణను ఓర్చుకోలేని అధికార తెలుగుదేశం పార్టీ నేతలు పాదయాత్ర

తరువాయి 2లో..

సంక్షేమ పథకాలకు నిర్ధేశించిన లక్ష్యాలను

# త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్లకు ఆదేశించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు




విశాఖపట్నం: సంక్షేమ పథకాలకు సంబంధించి నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశిం చారు. గురువారం అమరావతి నుండి జిల్లా కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామదర్శిని, గ్రీవియన్స్, కరువు పరిస్థితులు, నరేగా, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఆరోగ్యం, సీజనల్

తరువాయి 2లో..






# మీడియాపై దాడి చేసిన బిజెపి నేతను అరెస్టు చేయాలి

### తహసీల్దార్, ఎస్సైలకు వినతిపత్రాలు అందజేసిన పెదపూడి పాత్రికేయులు



పెదపూడి : కాకినాడలో మీడియాపై దాడి చేసిన బిజెపి నాయకుడ్ని తక్షణమే అరెస్టు చేయాలని కోరుతూ పెదపూడి మండలంలో పాత్రికేయులు ఆందోళనకు దిగారు. గురువారం ఏపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. సలీమ్ ఆధ్వర్యంలో పెదపూడి పాత్రికేయులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

మీడియాపై దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాలని నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ కృష్ణకు ప్రెస్ క్లబ్ తరుపున వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సురేష్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం మాట్లాడుతూ మీడియా పై దాడి చేయడం అప్రజాస్వామికమన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలోనే విలేకరి పై బిజెపి నాయకుడు దాడికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ బిజెపి నేతపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వల్లూరి సత్యనారాయణ, ఉండ్రు సత్యనారాయణలు మాట్లాడుతూ పత్రికలపై రోజురోజుకీ దాడులు పెరుగు తున్నాయని, ప్రభుత్వం స్పందించి దాడులు చేసేవారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యేలా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఈ ఆందోళనలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వారణాసి శ్రీను, కొండపల్లి ధర్మరాజు చౌదరి, ఆరుమిల్లి శ్రీను, పండు, త్రిమూర్తులు, విక్రం, సూర్య, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 35 వార్డులో అన్నసమారదన

### ముఖ్య అతిధిగా హాజరయిన కె.కె.రాజు



విశాఖపట్నం : 35 వ వార్డులో గల జోగారావు నగర్ సవియోర్ బాయ్స్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గురువారం 2000 మందికి అన్నదానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజికవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, 35 వ వార్డు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటుమూరి సతీష్ హాజరై భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మోహన్, సూర్య, ప్రకాష్, అజయ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# మీడియాపై దాడికి నిరసనగా పోలీసులకు వినతి పత్రం సమర్పించిన జర్నలిస్టులు



హిరమండలం: సంతబొమ్మాళి మండల సాక్షి విలేకరి గా పనిచేస్తున్న గౌరీశంకర్ పై అధికార పార్టీకి చెందిన పలువురు నాయకుల దాడికి నిరసనగా ఈ రోజు హిర మండలం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

అనంతరం ఈ మధ్య కాలంలో నిజాలు నిర్భయంగా రాస్తున్న విలేకర్ల పై దాడులు అధికంగా జరుగుతున్నాయని, ఇటువంటి చర్యలుకి పాల్పడడం మీడియా స్వేచ్ఛకు, హక్కులకు భంగం కలగజేసినట్టేనని, కనుక మీడియా పై దాడులు నివారించడంలో పోలీసులు కూడా ముఖ్య భూమిక పోషించాలని హెచ్.సి ఎన్.శివాజీ ను కోరారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు బి.సుధాకర్, టి.రాంబాబు, బి.శ్రీనువాస్,ఎన్.నగేష్,పి.ప్రసన్న,యు.రాజేష్, డి.వాసు పాల్గొన్నారు.

## *దుర్బలపురం శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఛ 20,000/- విరాళం...*



పాతపట్నం : నియోజకవర్గం మెళియాపుట్టి మండలం దుర్బలపురం గ్రామం లో నూతనంగా నిర్మించినటు వంటి శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఇరవై వేలు రూపాయలను ఆర్థిక సహాయం చేసిన ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందరావు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బాస్కర రావు.ఇ సర్పంచ్ లోకనాథం వ్రా.రవి రాజు దాలిరాజు. తదితరులు పాల్గొన్నారు....

## *82 వేలు పలికిన లడ్డు ....*



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు సాయినగర్ వద్ద సాయినగర్ రెసిడెన్షియల్ అశోసియేషన్ మరియు యూత్ వెల్ఫేర్ అశోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం దరి నిర్వహించిన వినాయక చవితి పంచారాత్రి మహొత్సవాల్లో పూజలందుకున్న వినాయకుడి లడ్డు కి నిర్వహించన వేలంపాటలో స్థానికుడు కాళ్ళ శంకర్ 82 వేల కు వేలం పాటలో లడ్డు ను గెలుచుకున్నారు . కోలని వాసులకు ప్రసాదాన్ని అందజేస్తామన్నారు . కార్యక్రమంలో అర్చకులు అందుకురి శివాజీ శర్మ , సురభి వెంకట రమణ , సాయి , తేజ , బుల్లి తదితరులు పాల్గున్నారు .

# గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి చర్యలు

### - జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



గోపాలపట్నం: సెప్టెంబర్ 20: గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వైద్య సేవలు మరింత మెరుగుపరిచేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం గోపాల పట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. గైనిక్ వార్డు, అపరేషన్ థియేటర్, ల్యాబ్, ఎక్స్ రే యూనిట్ తదితర విభాగాలను పరిశీలించారు. గైనిక్ వార్డ్ లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో ఆరా తీశారు. ఎక్స్ రే యూనిట్ విభాగాన్ని పరిశీలిస్తూ అది పనిచేయు పోవడాన్ని గమనించారు. అందుకు గల కారణాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. దాని మరమ్మత్తుకు మరియు యాన్యువల్ మెయింటినెన్స్ కు అవసరమైన నిధులను సమకూరుస్తా మన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే తమకు అందజేయాల ని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌరీ శ్వరరావు, గైనకాలజిస్ట్ డాక్టర్ శాంతి రూప చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ స్పందిస్తూ ఒక నర్సును, ఎక్స్ రే యూనిట్ నిర్వహణకు టెక్నీషియన్ను డిప్యూటేషన్ పై వెంటనే నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ తిరుపతిరావు ను ఆదేశించారు.

ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ సిహెచ్ భాస్కరరావు, ఇతర వైద్య అధికారులు, వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై కధం తొక్కిన విద్యార్థులు



కాకినాడ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు పెద్దఎత్తున కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.భారతవిద్యార్థిఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యార్థులు ఉద్యమించారు.ఈ సందర్భగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ విద్యార్థుల సమస్యలు పేద విద్యార్థులకు సంకటంగా మారాయన్నారు.ఒకొక్క హస్టల్ గదిలో 15నుండి25 మంది విద్యార్ధినీ, విద్యార్థులు ఉంటున్నారన్నారు.మరుగుదొడ్లు త్రాగునీరు సౌకర్యం లేదన్నారు.కొత్త మెనూ ప్రకారం రూ 7వేలు అవసరం కాగా కేవలం రూ.14 వందలు మాత్రమే ఖర్చు చేస్తున్నారన్నారు.కాకినాడ నగర ప్రాంత పాఠశాలలలో తమ హస్టళ్ళలో ఎన్నో సమస్యలు నెలకొన్నాయని గడచిన నాలుగు సంవత్సరాలలో 60 పైగా హస్టళ్ళను తీసివేసారన్నారు.పాఠశాలలు తెరచి మూడు నెలలు గడుస్తున్నా పాఠ్యపుస్తకాలు, యూనిఫా అందలేదన్నారు.విద్యారంగ సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

### సంక్షేమ పథకాలకు నిర్ధేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

వ్యాధులు, మహిళా శిశు సంక్షేమం, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ శాఖలు, ఓడిఎఫ్ ప్లస్ తదితరాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వారంలో రెండురోజులు గ్రామదర్శినిలో భాగంగా అధికారుల బృందం పర్యటిస్తూ ఈ ఊరికి చెందిన వివరాలను ఆర్‌టిజీ మొబైల్ యాప్‌లో పొందుపర్చాలన్నారు. ఆయా గ్రామాలలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మైక్రో ఇరిగేషన్‌కు సంబంధించి నీటి వనరులను ఉపయోగించుకోవాలన్నారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి పనులకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ కింద చేపట్టి అక్టోబరు రెండు నాటికి పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్‌ను పౌష్టికాహార మాసంగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ వారం స్వచ్ఛంధ్రాప్రదేశ్ స్పెషల్ క్యాంపైన్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములన్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత మండలాలలో 95 హెక్టార్ల విస్తీర్ణం వుందని, బోర్ వెల్స్ తక్కువగా ఉన్నందున వాటర్ పంపింగ్ చేయడం ద్వారా పొలాలకు నీటి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఎన్‌టిఆర్ గృహ నిర్మాణాలకు సంబంధించి నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయడం జరిగిందన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ జి.సృజన, జివియంసి కమిషనర్ హరినారాయణన్, జెసి-2 డా.సిరి, డిఎఫ్ఓ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాక్ ప్రధాని ఇమ్రాన్ లేఖకు స్పందించిన భారత్

విదేశాంగ మత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రవీష్ కుమార్ తెలిపారు. యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ (యూఎన్‌జీఏ) సమావేశాల సందర్భంగా వీరిద్దరి మధ్య చర్చలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 24న సుష్మాస్వరాజ్ న్యూయార్క్ వెళ్లనున్నారు. సుష్మ, ఖురేషీలు ఆయా దేశాల ప్రతినిధులకు సారథ్యం వహిస్తారు. ఈ నెల 27న ఇద్దరు మంత్రులు సార్క్ విదేశీ మంత్రుల లంచ్‌లో పాల్గొంటారు. పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ భారత ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాస్తూ.. మొదటి అడగులో భాగంగా యూఎన్‌జీఏ సమావేశంలో భాగంగా భారత్-పాక్ విదేశాంగ మంత్రుల మధ్య చర్చలు జరిగితే బాగుంటుందని కోరారు. దీనికి స్పందించిన భారత్ సమావేశానికి ఓకే చెప్పింది. ఈ సమావేశంలో ఉగ్రవాదంపై భారత్ తన ఆందోళనను వ్యక్తం చేయనున్నట్లు తెలుస్తోంది.

## 24 న ప్రజా సంకల్ప యాత్ర 3 వేల కిమీ పైలాన్ ప్రారంభం

జరిగిన చోట్ల పసుపు నీళ్లు చల్లుతున్నారని, అయితే ప్రజలు రానున్న కాలం లో వేళ్ళకి కళ్ళాపు జల్లి తెలుగుదేశాన్ని భూస్థాపితం చేస్తారన్నారు. విశాఖపట్నం జిల్లా నుంచి విజయనగరం జిల్లా లో ప్రవేశించే దేశపాత్రుని పాలెం వద్ద 3 వేల కిలోమీటర్ల పాదయాత్ర పూర్తవుతుందన్నారు. నెల్లూరు జిల్లాలో వెయ్యి కిలోమీటర్ల యాత్ర పూర్తి అయినా సందర్భంగా ఒక పైలాన్ ప్రారంభించామన్నారు. ఈ పాదయాత్ర తో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ప్రజలకు పూర్తి విశ్వాసం పెరిగిందని, అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రజలకు వైఎస్ జగన్ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రక్రియ మొదలవుతుందన్నారు. నవరత్నాల అమలుకై సంపూర్ణ ప్రణాళిక సిద్ధమైందని తెలిపారు. ఇప్పుడికే 11 జిల్లాల్లో పాదయాత్ర పూర్తయ్యిందని, ఈ నెల 24 నాటికి 116 వ నియోజకవర్గం గా ఎస్ కోట శాసన సభ నియోజకవర్గం పరిధిలోకి ప్రవేశించడం జరుగుతుందన్నారు. జగన్ 3 వేల కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి కై పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ నేతృత్వంలో విజయనగరం జిల్లా నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారన్నారు.

### ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

పథకం తెచ్చామన్నారు. అమరావతి, విశాఖ, తిరుపతిని ఎడ్యుకేషనల్ హబ్‌గా చేస్తున్నాం. బ్రిటిష్ కౌన్సిల్ ద్వారా ఇంగ్లీష్‌లో స్కిల్‌డెవలప్‌మెంట్ చేపట్టాం. అన్ని విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాస్‌లకు శ్రీకారం చుట్టాం. ఐఐటీల్లో ఏపీ విద్యార్థులే ఎక్కువగా అడ్మిషన్ పొందుతున్నారు. ఎన్‌ఐటీలో 18 శాతం ఏపీ విద్యార్థులకు సీట్లు వచ్చాయి. ఐఐటీలో 7 శాతం ఏపీ విద్యార్థులకు సీట్లు వచ్చాయి అని చంద్రబాబు తెలిపారు.

#### *జ్ఞానభేరి సీఎం ఆలోచనే : గంటా*

రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆలోచనల నుంచి వచ్చిన కార్యక్రమమే జ్ఞానభేరి అని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు, ఆలోచనలను పంచుకునే కార్యక్రమం జ్ఞానభేరి అని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ఏటా రూ.25వేల కోట్లు ఖర్చు పెడుతోందని తెలిపారు. రాష్ట్రమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం, మంత్రులు పరిశీలించారు.

# కోహ్లీ, మీరాబాయి చానులకు రాజీవ్ ఖేల్‌రత్న

ద్రోణాచార్య పురస్కారాలు ప్రకటించారు. ఇక 2017-18 సంవత్సరానికి గానూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ట్రోఫీని అమృత్‌సర్‌కు చెందిన గురునానక్ దేవ్ యూనివర్శిటీకి ప్రకటించారు. ఈ నెల 25న రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా వీరు అవార్డులు అందుకోనున్నారు. అవార్డుతో పాటు ఖేల్ రత్న గ్రహీతలకు రూ. 7.5లక్షలు, అర్జున, ద్రోణాచార్య, ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీతలకు రూ. 5లక్షల చొప్పున నగదు బహుమతి అందిస్తారు.

ఈ ఏడాది క్రీడా పురస్కారాల గ్రహీతలు వీరే..

లి రాజీవ్ గాంధీ ఖేల్ రత్న:
1. మీరాబాయి ఛాను - వెయిట్‌లిఫ్టింగ్
2. విరాట్ కోహ్లీ - క్రికెట్

లి ద్రోణాచార్య అవార్డు:
1. సుబేదార్ చెనంద అచ్చయ్య కట్టప్ప - బాక్సింగ్
2. విజయ్ శర్మ - వెయిట్‌లిఫ్టింగ్
3. ఎ. శ్రీనివాసరావు - టేబుల్ టెన్నిస్
4. సుఖ్‌దేవ్ సింగ్ పన్ను - అథ్లెటిక్స్
5. క్లారెన్స్ లోబో - హాకీ(లైఫ్‌టైమ్)
6. తారక్ సిన్హా - క్రికెట్(లైఫ్‌టైమ్)
7. జీవన్ కుమార్ శర్మ - జూడో(లైఫ్‌టైమ్)
8. వీఆర్ బీడు - అథ్లెటిక్స్(లైఫ్‌టైమ్)

లి అర్జున అవార్డు:
1. నీరజ్ చోప్రా - అథ్లెటిక్స్
2. సుబేదార్ జిన్సన్ జాన్సన్ - అథ్లెటిక్స్
3. హిమా దాస్ - అథ్లెటిక్స్
4. ఎన్. సిక్కిరెడ్డి - బ్యాడ్మింటన్
5. సుబేదార్ సతీశ్ కుమార్ - బాక్సింగ్
6. స్మృతి మంధాన - క్రికెట్
7. శుభాంకర్ శర్మ - గోల్ఫ్
8. మన్‌ప్రీత్ సింగ్ - హాకీ
9. సవిత - హాకీ
10. కల్నల్ రవి రాథోడ్ - పోలో
11. రహీ సర్నోబత్ - షూటింగ్
12. శ్రేయాసి సింగ్ - షూటింగ్
13. మనికా బత్రా - టేబుల్ టెన్నిస్
14. సతియాన్ - టేబుల్ టెన్నిస్
15. రోహన్ బోపన్న - టెన్నిస్
16. సుమిత్ - రెజ్లింగ్
17. పూజా కడియన్ - వుషు
18. అంకుర్ ధమా - పారా అథ్లెటిక్స్
19. మనోజ్ సర్కార్ - పారా బ్యాడ్మింటన్
20. అంకుర్ మిట్టల్ - షూటింగ్

లి ధ్యాన్‌చంద్ అవార్డు: 1. సత్యదేవ్ ప్రసాద్ - ఆర్చరీ 2. భరత్ కుమార్ ఛెత్రీ - హాకీ

లి బాబీ అలోయ్‌సియస్ - అథ్లెటిక్స్

4. చౌగలే దాదు దత్తాత్రేయ - రెజ్లింగ్

# అంగరంగ వైభవంగా శ్రీవారి రథోత్సవం

తిరుమల: తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం రథోత్సవం వైభవోపేతంగా సాగింది. మేరుపర్వతం వంటి రథంపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి వారు విశేషాలం కరణలతో ఆశీసులయ్యారు. భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ రథం పగ్గాలను లాగగా ... తిరువీధుల్లో రథోత్సవం సాగింది. వేలాది మంది భక్తులు తేరు పగ్గాలను పట్టుకొని రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఈ రాత్రి తొమ్మిది గంటలకు జరిగే అశ్వవాహనంతో స్వామివారి వాహన సేవలు ముగియనున్నాయి.

దేవదేవుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వైభవం వర్ణనాతీతం.

ఏటా బ్రహ్మోత్సవాల్లో వివిధ వాహనాలపై ఆ అఖిలాండకోటి బ్రహ్మాండ ´నాయకుడు ఊరేగుతూ భక్తులకు కనువిందు చేస్తాడు. తనను ఆశ్రయించిన భక్తకోటికి వరద హస్తుడై అభయమిస్తాడు. రథాన్ని అధిరోహించిన కేశవుణ్ణి దర్శించుకుంటే మళ్లీ జన్మనెత్తాల్సిన అవసరమే లేదంటారు.

# ఆర్‌బిఎస్ అధ్యక్షునికి సత్కారం

కాకినాడ : రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన యువజన విభాగం కోస్తా జిల్లా అధ్యక్షుడు డిహెచ్‌వి సాంబశివరావును కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మిసత్యనారాయణ మూర్తి సత్కరించారు.చంద్రన్న సమావేశ మందిరంలో డిల్‌ఒ సాంబశివరావును దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. 9జిల్లాలో పర్యటించి బ్రాహ్మణ కార్పోరేషన్‌తోపాటు ఇతర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేసి తెలుగు దేశంపార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈసందర్భంగా సాంబశివరావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కరప ఎంపిడిఒ నోరి కామశాస్త్రి,సూపరింటెండెంట్ భీమ శంకరం,నాయకులు దేవు వెంకన్న ,బుంగాసింహాద్రి,వెంకటలక్ష్మి,పెద్దింటి గోపాలకృష్ణ,గరిమెళ్ళ కేవవుడు తదితరులు పాల్గొన్నారు.

# 36వవార్డులో భారీ అన్న సమారాధన

గణేశునికి ప్రత్యేకపూజలు జరుపుతున్న ఉత్తర నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు బొగ్గుశ్రీను



విశాఖపట్నం : శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక చవితి మహోత్సవల్లో భాగంగా గ్రేటర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం 36వ వార్డు రవీంద్ర నగర్, ఊర్వశి థియేటర్ పక్కన కంచర పాలెంలో షణ్ముఖ యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా గురువారం భారీ అన్నసమారాధన జరిపించారు.

ఈ కార్యక్రమనికి జన నాయకుడు, సంఘసేవకుడు, ఉత్తర నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు బొగ్గుశ్రీను ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె కె లాడ్జి ఓనర్, నూకాంబిక సప్లయర్ అధినేత సత్తిడ నాగేశ్వరరావు (బాబు), ఎస్ మనిదీప్, పవన్, నాగేంద్రబాబు, యమ్ పార్వతి, దినేష్, శేఖర్, బాలా తదితరులు భక్తులు భారీగా 2500 మంది స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు.

# పేదల వైద్యానికి సహాయ నిధితో భరోసా

## - రూ.45లక్షల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి
## -పేదలు అధికంగా వుండే దక్షిణంలో రూ.10కోట్లు సహాయం



విశాఖపట్నం: పెద్ద మనసున్న సీఎం చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ కొనియాడారు. ఇంటికి పెద్ద కొడుకుగా మారి పేదల వైద్యానికి సహాయనిధితో కొండంత భరోసా అందిస్తు న్నారన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చేరిన 86మంది నిరుపేదల వైద్యానికి రూ.45,90,706లు చెక్కులను అందజేశారు. అనారోగ్యంపై ఆందోళన చెందవద్దని అండగా చంద్రన్న వున్నారని భరోసా ఇచ్చారు. మీ ఆసుపత్రుల ఖర్చుల బిల్లులన్నీ అందజేస్తే చెక్కులు అందజేస్తామని వివరించారు.

ఇప్పటివరకు రాష్ట్రంలోని నిరుపేదల వైద్యం కోసం సిఎం సహాయనిధి నుంచి రూ.847 కోట్లు అందించడం జరిగిందన్నారు. పేదలు అధికంగా వుండే దక్షిణ నియోజకవర్గం అంటే సీఎం చంద్రబాబుకు ఎంతో అభిమానమని కొనియాడారు. ఇప్పటివరకు దక్షిణంలోని పేదల వైద్యం కోసం రూ.10కోట్లు సీఎం సహాయనిధి నుంచి అందించారన్నారు. అనారోగ్యం బారిన పడితే కలత చెందవద్దని, వైద్యం, మందులు అన్నీ ఖర్చులు తామే చూసుకుంటామని భరోసా ఇచ్చారు.

# నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న జనసేన నాయకులు



అనకాపల్లి : అనకాపల్లికి మొదటి సారిగా విచ్చేసిన జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మారిశెట్టి రాఘవయ్యను అనకాపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కొణతాల సీతారం స్వాగతం పలికి పుష్ప గుచ్చం ఇచ్చి సత్కరించారు. ముందుగా నూకాంబిక అమ్మవారిని ఆలయానికి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చిత్ర పటాన్ని ప్రసా దాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో జన సేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి భంగం వాటిల్లేలా ఉంటే జరిమాన

## - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : ప్రజారోగ్యానికి భంగం వాటిల్లేలా ఉంటే జరిమాన తప్పదని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. రెండవజోన్ 15వ వార్డు ప్రిన్స్ అపార్ట్‌మెంట్స్ లో జ్వర బాధితుని ఇంటికి వెళ్ళి అతని తల్లిదండ్రులను గురువారం పరామర్శించారు. అదేవిధంగా అదే అపార్ట్‌మెంట్‌లో మలేరియా బృందాలను ఇంటిలోకి వెళ్ళకుండా నిరాకరించిన వ్యక్తినుద్దేశించి, మలేరియా బృందాల సేవలను వినియోగించుకొని, దోమలు పెరగకుండా చూసుకోవడం, ఆరోగ్యానికి దోహదపడేలా ఉండాలని అభిలషించారు. 13వ వార్డు సీతం పేట కనకమ్మవారి వీధిలో వ్యాధి గ్రస్తుని కుటుంబాన్ని పరామర్శించారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఇంటిలో దోమలు పెరగకుండా, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. ట్రెర్రాస్ లలో నీరు నిల్వ ఉండి దోమలు, లార్వాలు పెరగకుండా నిరోధించు కోవాలని హితవు పలికారు. డెంగూ, మలేరియా కేసులు నమోదైతే చుట్టు ప్రక్కల 200 గృహాల వరకు స్ప్రేయింగ్, ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కాలువలు సక్రమంగా పూడిక తీయడం లేదని పేర్కొన్నారు. యస్.కె.బీర్ అండ్ వైన్స్ ప్రక్కన ఖాళీ స్థలంలో చెత్త పేరుకుపోయి ఉండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకోసారి చెత్త వేస్తే చర్యలు తీసుకొంటామని యస్.కె.బీర్ అండ్ వైన్స్‌ను హెచ్చరించారు. పరిసరాలు ఖరాబు చేస్తున్నారని, దుర్వాసన భరించలేక పోతున్నామని ఫిర్యాదు చేయడంతో చట్నీస్ హొటల్‌కు పదివేల జరిమాన విధించారు. అన్ని రహదారులు చెత్త, చెదారం లేకుండా పరిశుభ్ర వస్తువులు, చెత్త లేకుండా చూడాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ క్రిష్ణమూర్తిని ఆదేశించారు. కాలువలు పాడైన చోట మరమ్మత్తులు నిర్వహించాలని ఇ.ఇ వెంకటిని ఆదేశించారు. పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, ఇ.ఇ వెంకటి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# లాటరీలో ఇళ్ల కేటాయింపు

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలోని బలిఘట్టం, బయపురెడ్డిపాలెంలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల్లో ప్లాట్ల కేటాయింపు తొలి విడత లాటరీని ఈ నెల 30న నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి అయ్యన్న సమక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద లాటరీ నిర్వహిస్తామని వివరించారు. తొలి విడతగా రూ.500 ధరావత్తు చెల్లించినవారిలో 288 మందికి ఆరు బ్లాకుల్లో ప్లాట్‌లు కేటాయిస్తున్నామని వివరించారు. లబ్ధిదారులు ఈ నెల 25వ తేదీలోగా కార్యాలయాన్ని సంప్రదించి లాటరీ కూపన్ పొందాలని సూచించారు. లాటరీలో లబ్ధిదారు లేదా కుటుంబ సభ్యులు ఎవరైనా పాల్గనవచ్చునని వివరించారు. పట్టణ వాసులకు 2592 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 1760 మంది ధరావత్తులు చెల్లించారని వివరించారు. ఇళ్ల నిర్మాణం శరవేగంతో సాగుతున్నందున కేటాయింపు ప్రక్రియను మొదలు పెట్టామని ఆయన వివరించారు.

# గ్రామాల్లో చురుగ్గా పారిశుధ్య పనులు

రోలుగుంట : ప్రస్తుత వ్యాధుల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ఆయా గ్రామాల ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో మురుగు కాలువల్లోని పూడికలను తీయిస్తున్నారు. ప్రధానంగా మండలంలోని రోలుగుంటతో పాటు జె.నాయుడుపాలెం, అడ్డసరం, బిబి.పట్నం, కొవ్వూరు, కొండపాలెం, బుచ్చెంపేట తదితర గ్రామాల్లో పారిశుద్య పనులను చేపడుతున్నారు. గ్రామాల్లోని తాగునీటి కొళాయిలు, బోర్లు, బావుల వద్ద పరిసరాలను శుభ్రం చేయిస్తున్నారు.

నిల్వ ఉన్న నీరు ఉండకుండా చర్యలు ఈసుకుంటున్నారు. రోలుగుంట, బుచ్చంపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సారధ్యంలో ఈ పనులను ముమ్మరం చేస్తున్నారు.

# రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న ఏఎస్పీ

నాతవరం : గునుపూడి గ్రామంలో శ్రీవినాయక యూత్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరానికి నిర్వహించారు. ఈ శిబిరాన్ని నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్‌హఫిజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

అనంతరం జరిగిన సభలో ఏఎస్పీ మాట్లాడుతూ అన్ని రక్తాల్లో రక్తదానం చాలా విలువైందన్నారు. యువత రక్తదాన శిబిరానికి ముందుకు రావడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రేవతమ్మ, ఎస్సై సత్యనారాయణ, ఎంపిటిసి శివ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీకి యలమంచిలి విద్యార్థి

యలమంచిలి రూరల్ : రాష్ట్ర స్థాయి అండర19 కబడ్డీ పోటీలకు ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కెజె.అనే విద్యార్థి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ ఎం.వినోద్ తెలిపారు. వచ్చే నెల ప్రకాశం జిల్లాలో జరగనున్న పోటీల్లో తలపడనున్నట్టు చెప్పారు. ఇటీవల విశాఖలో జరిగిన జిల్లా స్థాయి పోటీలో జై అద్భుతంగా రాణించడంతో నిర్వాహకులు ఎంపిక చేశారన్నారు. ఈ సందర్భంగా ఇతనిని అధ్యాపకులంతా అభినందించారు.

# పాఠశాలలకు ప్రహారీలకు నిధులు

రావికమతం : మండలంలోని పాఠశాలల ప్రహారీలకు నిధులు మంజూరయ్యాయి. రావికమతంలోని తోటకూరపాలెంకు 27.75 లక్షలు, దొండపూడికి రూ25.50లక్షలు, టి.అర్జా పురంకు రూ.18.50లక్షలు, మరుపాకకు రూ.25.20లక్షలు, గర్నికం కేజిబివికి రూ.19.75లక్షలు, కళ్యాణపులోవకు రూ.6.22లక్షలు, పెదపాచిలకు రూ.6.20 లక్షలు,గర్నికం ఎంపిపి స్కూల్‌కు రూ.10లక్షలు, గుడివాడకు రూ.5.75లక్షలు, పిల్లవానిపాలెంకు రూ.6.80లక్షలు,

వమ్మవరంకు రూ.8.90లక్షలు, శ్రీరాంనగర్ కాలనీ రూ.6.20లక్షలు, గొల్లపాలెంకు రూ.6.20లక్షలు, అప్పలమ్మ పాలెంకు రూ.6.15లక్షలు, కుముందానిపేటకు రూ.6.75లక్షలు, ఆర్.కొత్తూరుకు రూ.5.80 లక్షలు, అంబేద్కర్ కాలనీకి రూ.6.20లక్షలు, కొత్తపల్లికి రూ.7.40లక్షలు, కె.కొత్తపల్లికి రూ.7.40లక్షలు, ఎల్ఎన్‌పురంకు రూ.5.71లక్షలు, చిలకవానిపాలెంకు రూ.10.10లక్షలు, బూరుగుపాలెంకు రూ.7.90లక్షలు, బెడ్.బెన్నవరంకు రూ.6.20లక్షలు, జెడ్.కొత్తపట్నంకు 12.90లక్షలు, ధర్మవరంకు రూ.4.95లక్షలు, రావికమతం జెడ్పీ బాలికల పాఠశాలకు రూ.1.4లక్షలు, గంపవానిపాలెంకు రూ.10.10లక్షలులక్షలు, గొంపకు రూ.4.90లక్షలు, మర్రివలసకు రూ.6లక్షలు, మరుపాకకు రూ.5.14లక్షలు, పి.పొన్నవానిపాలెంకు రూ.5.20లక్షలు, తోటకూరపాలెం స్కూల్‌కు రూ.4.99లక్షలు మంజూరు చేశారు.

# దోమల నివారణకు చర్యలు

గొలుగొండ : మండలంలో దోమల నివారణపై యంత్రాంగం దృష్టి సారించింది. కాలువలు, తాగునీటి పథకాల వద్ద దోమ జాతి లార్వాలు పెరగకుండా నివారణ మందు పిచికారీ చేపట్టారు. మలేరియా జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్న మైదాన గిరిజన గ్రామాల్లో ఈ పనులు వేగవంతం అయ్యాయి. ఇళ్ల మధ్య తుప్పలు, చెత్త లేకుండా చూడాలని సూచిస్తున్నారు.

# వరుస మరణాలతో ఆందోళన

కొయ్యూరు : మండలంలోని వెలగలపాలెం గ్రామంలో వివిధ కారణాలతో గడిచిన 15 రోజుల వ్యవధిలో ఐదుగురు మృతి చెందటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. వెలగలపాలెంలో సెప్టెంబర్ నెల ప్రారంభం నుంచి ఐదుగురు వివిధ కారణాలతో మృతి చెందారు. గ్రామానికి చెందిన శెట్టి సత్యనారాయణ అనారోగ్యంతో ఈ నెల 2న మృతి చెందగా అదే రోజు రాత్రి అతని మృతదేహం వద్ద కాపలాకు వచ్చిన గ్రామానికి చెందిన పండయ్య అనే వ్యక్తి మరణించాడు. అనంతరం వారి దినకర్మలు చేయకుండానే అదే గ్రామంలో రెండు రోజుల వ్యవధిలో తుర్రే ఎర్రయ్య అనే వ్యక్తి స్వల్ప అనారోగ్యంతో మృతి చెందాడు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన చింతపల్లి ఉపాధ్యాయునిగా పని చేస్తూ ప్రసూతి సెలవులో ఉన్న సుర్ల కవిత మరణించగా ఆమె అంత్యక్రియలు పూర్తి కాకముందే ఇదే గ్రామానికి చెందిన శెట్టి బాలన్నదొర బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు.

వరుస మరణాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# డెంగ్యూని అరికడదామని ర్యాలీ



నాతవరం : నాతవరం వైద్యశాఖ ఆధ్వర్యంలో డెంగ్యూని అరికడదామని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెడ్పీటీసీ కరక సత్యనారాయణ తదితరులు జెండా ఊపి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నాతవరం కేంద్రంలో సాగి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అనుషరావు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను అరికట్ట వచ్చునన్నారు. నిల్వ నీటిని ఎప్పటికప్పుడు పారబోయాలన్నారు. కాచిచల్లార్చిన నీటిని వాడాలన్నారు. జ్వరం వస్తే వెంటనే ఆసుపత్రికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, నాతవరం ఎస్సై సత్యనారాయణ, ఎంఇఒ అమృతకుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి స్వచ్ఛత హీ సేవ




మొక్కలు నాటుతున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంటెంట్ ఎన్‌వీఎస్.సుధాశారదా మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవలో భాగంగా ఆసుపత్రి పలు కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు హెచ్‌వి.దొర, జి.విజయశాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాపారి పై ఫిర్యాదు



భీమునిపట్నం : తగరపువలసకు చెందిన వస్త్ర వ్యాపారి మిర్యాలగూడ లో ఇటీవల జరిగిన ప్రణయ్ హత్యను సమర్థిస్తూ ఎస్.సి. లను దుర్భాష లాడిన వ్యాపారి కె. శ్రీనివాసరెడ్డి పై కుల వివక్ష పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు బాగం లక్ష్మి, ఉత్తరాంధ్ర దళిత సంఘం నేత బాగం .గోపాలరావు మరియు నాయుకులు భీమిలి ఎస్.ఐ.వాసునాయుడు కు పిర్యాదు చేశారు. పిర్యాదులో సెల్ఫి వీడియో తీసి సామాజిక మధ్యామాలలో పెట్టాడని పేర్కొన్నారు. ఆ వ్యాపారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఇందులో అంబేద్కర్ సంఘం అద్యక్షులు బోని సన్నిబాబు,జి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
WCH/5/Cloakroom/VSKP/18, తే. 17.09.2018
విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద లాకర్స్ సదుపాయంతో క్లోక్ రూమ్ యొక్క మేనేజ్‌మెంట్.
₹ 60,00,000/-. ₹ 1,20,000/-. ₹ 5,000/-.
26.10.2018 1500 26.10.2018 1500
www.eastcoastrail.indianrailways.gov.in
PR-338/J/18-19

# విజయభాను సంపాదకీయం

## తక్షణ తలాక్

తక్షణ తలాక్ లేదా వెనువెంటనే మూడుసార్లు తలాక్ చెప్పి విడాకులు పొందే పద్ధతిని నిషేధిస్తూ కేంద్రం ఆర్డినెన్స్‌ను జారీచేయడంతో ముస్లిం మహిళల రక్షణ దిశగా ఒక ముందడుగు వేసినట్టయింది. ముస్లిం మతస్థుల్లో ఆచరణలో ఉన్న తక్షణ తలాక్ చెల్లదని, చట్ట వ్యతిరేకమూ, రాజ్యాంగ విరుద్ధమూ అని సుప్రీంకోర్టు గతేడాది ఆగస్టులో స్పష్టంచేసింది. ముస్లిం సమాజంలోని వివాహం, విడాకుల వ్యవహారాలపై ఆరు నెలల్లోగా శాసనం చేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు గతేడాది డిసెంబర్ లో లోక్‌సభ తక్షణ తలాక్‌ను నేరంగా పరిగణించే బిల్లును ఆమోదించింది. తక్షణ తలాక్‌ను చెప్పిన వారికి మూడేండ్ల జైలు విధించాలని ఈ బిల్లు నిర్దేశిస్తున్నది. అయితే అధికారపక్షానికి రాజ్యసభలో తగినంత మెజార్టీ లేని కారణంగా ఈ బిల్లు ఆమోదం పొందలేదు. తక్షణ తలాక్ ను నిషేధిస్తూ ఆర్డినెన్స్‌ను జారీచేసిన విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడిస్తూ ఏడాది సుప్రీంకోర్టు నిషేధించిన తర్వాత కూడా 201 కేసులు దృష్టికి వచ్చాయని తెలిపారు. తద్వారా తక్షణ తలాక్ ఆర్డినెన్స్ తేవాల్సిన అవసరాన్ని ఆయన సమర్థించుకున్నారు. లోక్‌సభ గత డిసెంబర్‌లో ఆమోదించిన బిల్లులోని అంశాలనే ఆర్డినెన్స్‌లో పొందుపరిచామని కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. ఆయన వెల్లడించిన ప్రకారం.. తక్షణ తలాక్ చెప్పిన భర్తపై భార్య లేదా ఆమె దగ్గరి బంధువులు ఫిర్యాదు చేయవలసి ఉంటుంది. పక్కింటివారో మరెవరో చేసే ఫిర్యాదుకు ఇది వర్తించదు. న్యాయమూర్తి షరతుల ప్రాతిపదికన భార్య ఈ ఫిర్యాదును వెనుకకు తీసుకునే అవకాశం కూడా ఆర్డినెన్స్‌లో కల్పించారు. భార్యను సంప్రదించిన తర్వాత మెజిస్ట్రేట్ భర్తకు బెయిల్ ఇచ్చే అవకా శం కూడా ఉంది. పిల్లల బాధ్యత తల్లికే ఉం టుంది. ఆమెకు నిర్వహణ భరణం ఇవ్వవలసి ఉంటుంది. ఆర్డినెన్స్ కాలపరిమితి ఆరు నెలలు ఉంటుం ది. అందువల్ల మార్చిలోగా పార్లమెంటు ఆమో దం పొందవలసి ఉంటుంది. సార్వత్రిక ఎన్నికల సమయమది. అటువంటి సున్నితమైన సం దర్భంలో తక్షణ తలాక్ బిల్లు రాజకీయాంశం గా ముందుకు వస్తుందనడంలో సందేహం లేదు. ఈ బిల్లు ఆమోదం పొందితే అది తమ విజయంగా బీజేపీ చెప్పుకుంటుంది. కాంగ్రెస్ వ్యతిరేకిస్తే ఓట్ల కోసం ముస్లిం మహిళలకు వ్యతిరేకంగా ఉందని బదనాం చేయవచ్చు. కాంగ్రెస్ కూడా అల్పసంఖ్యాక వర్గాల తర పు న వకాల్తా పుచ్చుకునే రాజకీయపక్షంగా చెప్పుకునేవిధంగా తన వైఖరిని రూపొందించుకోవ చ్చు. మొత్తానికి ఇది ఒక సామాజిక సంస్కరణాంశంగా కన్నా రాజకీయ ఆయుధంగానే చర్చానీయాంశం కావచ్చు. సోనియాగాంధీ ఉన్నతస్థానంలో ఉండి కూడా కాంగ్రెస్ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నదని కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ రాజ్యసభలో చర్చ సందర్భంగా విమర్శించడం గమనార్హం. మోదీ ప్రభుత్వం ముస్లిం మహిళలకు న్యాయం చేయడంకన్నా, దీన్ని రాజకీయాంశంగా చేయడంపైనే ఆసక్తి చూపుతున్నదని కాంగ్రెస్ ఆరోపించింది. ప్రపంచవ్యాప్తంగా మహిళల సమానత్వ సాధనకు ఆయా ప్రభుత్వాలు కృషిచేయవలసిందే. మన దేశంలోనూ మహిళల సమానత్వం, సాధికారత కోసం పాలనాపరమైన ప్రయత్నాలు ఆశించినస్థాయిలో కాకున్నా ఎంతోకొంత సాగుతున్నాయి. ఈ క్రమం లో ముస్లిం మహిళలకు కూడా పాతకాలపు సంప్రదాయాల నుంచి విముక్తినివ్వడం అవసరం. దీన్ని మత కోణంలో కాకుండా సామాజిక పరివర్తన కోణంలో మరింత లోతుగా చర్చించవలసి ఉన్నది. ముస్లిం మహిళల రక్షణకు తక్షణ తలాక్ నిషేధం వాంఛనీయమే అయినప్పటికీ, దీనిపట్ల కొన్ని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తక్షణ తలాక్ చెల్లకుండా చేస్తే సరిపోతుంది. కానీ భర్తకు మూడేండ్ల జైలు వంటి నిబంధనల పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా మధ్యతరగతి, పేద కుటుంబాల్లో భర్త సంపాదనే ప్రధానంగా కుటుంబం ఆధారపడి ఉం టుంది. మూడేండ్ల తర్వాత బయటికివచ్చిన భర్త తన భార్యతో కాపురం కొనసాగించగలడా అనేది సమస్య. బలవంతపు కాపురం సాధ్యం కాదు. సామాజిక అంశాల్లో చట్టపరమైన జోక్యం పరిమితంగా ఉండటం వాంఛనీయం. విడాకుల చట్టాన్ని మరింత సరళం చేయాలనే భావన ఇటీవలికాలంలో బలపడుతున్నది. అట్లాగని బాధితురాలికి న్యాయం అందించకుండా చట్టం తన బాధ్యతను విస్మరించలేదు. ప్రభు త్వం సామాజిక పరివర్తన కోసం ప్రజాస్వామిక స్ఫూర్తితో క ృషి చేయాలె. ఇదేవిధంగా అన్ని మతాల పెద్దలు తమ ఆధునిక పోకడలకు అనుగుణంగా తమ సమాజాలు మార్పు చెందడాని కి దోహదపడాలె. ఆధునిక పోకడలను తాము అడ్డుకోవడం సాధ్యం కాదని గ్రహించాలె. ఇది ముస్లిం మతానికే కాదు, హిందు తదితర మతాలన్నిటికీ వర్తిస్తుంది.

# ఆర్థిక పరిస్థితి ఇప్పటికీ 'బెటర్'



న్యూఢిల్లీ : అంతర్జాతీయ చమురు ధరల కారణంగా దేశీయంగా పెట్రోలు ధరలు పెరుగుతున్నప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి పతనం కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక పరిస్థితి ఇప్పటికీ మెరుగ్గానే ఉందని 56 శాతం మంది ప్రజలు ఓ సర్వేలో అభిప్రాయపడ్డారు. వాస్తవానికి భారత ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందని 2017లో 83 శాతం మంది అభిప్రాయపడగా 2018, జూన్ నాటికి వారి సంఖ్య 56 శాతానికి పడిపోయింది. మే 23వ తేదీ నుంచి జూలై 23వ తేదీల మధ్య అమెరికా మేథావుల సంఘం 'ప్యూ రీసర్చ్ సెంటర్' ఈ సర్వేను నిర్వహించింది.

ప్రపంచ వ్యాప్తంగా 20 దేశాల్లో ఆయా దేశాల ఆర్థిక పరిస్థితిపై సర్వే నిర్వహించిన ప్యూ రీసర్చ్ సెంటర్ భారత్‌లో వివిధ వర్గాలకు చెందిన 2,521 మంది అభిప్రాయాలను సేకరించడం ద్వారా సర్వే ఫలితాలను క్రోడీకరించింది. భారత్‌లో పాలకపక్షానికి మద్దతిస్తున్న వారిలో 72 శాతం మంది దేశ ఆర్థిక పరిస్థితి బాగుందని చెప్పడం గమనార్హం. భారత్ జాతీయ స్థూల ఉత్పత్తి 1990 దశకం నుంచి ఇప్పటి వరకు 266 శాతం పెరగడంతోనే భారత ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందని చెబుతున్నారు. ఇక సర్వే చేసిన వారిలో 66 శాతం మంది తమకన్నా తమ పిల్లల ఆర్థిక పరిస్థితి ఎంతో మెరుగ్గా ఉంటుందని ఆశిస్తున్నారు.

డాలర్‌తో పోటీ పడలేక రూపాయి విలువ ఈ ఒక్క ఏడాదిలో 11 శాతం తగ్గిన విషయం తెల్సిందే. అమెరికా, బ్రిటన్, జపాన్ ఆర్థిక వ్యవస్థలతో పోల్చికున్నప్పటికీ గత 20 ఏళ్ల క్రితం కంటే నేడు భారత ఆర్థిక పరిస్థితి ఎంతో మెరుగ్గా ఉందని 62 శాతం మంది అభిప్రాయపడ్డారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం హయాంలో ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయన్న అంశంపై ఓ పక్క వేడిగా వాడిగా చర్చ జరుగుతున్నప్పటికీ 2027 నాటికి ఉద్యోగాలు దొరకడం కష్టం కావచ్చని మెజారిటీ శాతం మంది ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# తల లేకుండా 18 నెలలు బతికిన కోడి

ఆదివారం వచ్చిందంటే చాలు అందరి చూపు చికెన్ పైనే ఉంటుంది. కొందరు చికెన్ కొట్టుకెళ్లి కోడి మాంసం తెచ్చుకుంటే మరికొందరు కోడిని కోసుకుని తింటూ ఉంటారు. పాపం ఆ రోజు ఎన్నో కోళ్లు బలైపోతాయి. కోడి గొంతు కోయగానే అది గిలగిలకొట్టుకుంటూ చచ్చిపోతుంది. తర్వాత దానికి బొచ్చు తీసి, కాల్చి, ముక్కలుగా చేసి కూర చేసుకుని తింటారు. ఇది చాలా మందికి పెద్ద పాపంగా అనిపించదు. అయితే తల లేకుండా కోడి బతకగలదా? అది సాధ్యమేనా? అంటే అస్సలు బతకదు అంటారేమో. ఒక కోడిని ఇలాగే కోసుకుని తిందామనుకున్నాడు ఒకతను. తర్వాత కోడిని కోశాడు. కానీ కోడి తల పూర్తిగా తెగలేదు. తల లేకున్నా ఆ కోడి బతికి 18 నెలల పాటు బతికి చరిత్రలో నిలిచిపోయింది. అసలు కథ ఏమిటో చదవండి.

# కామాంధురాలికి కఠిన శిక్ష పడాలి

చెన్నై: ప్రియుడి వ్యామోహంలో కన్నబిడ్డలకు విషం ఇచ్చి దారుణంగా హత్య చేసిన కిరాతకురాలు చెన్నై కుంద్రత్తూరు నివాసి అభిరామి మీద కఠిన చర్యలు తీసుకోవాలని, ఆమె బయటకు రాకుండా గూండా చట్టం కింద కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు. కామాంధురాలికి, ఆమె ప్రియుడికి బెయిల్ ఇప్పించకూడదని లాయర్లు నిర్ణయించారని సమాచారం.

తమిళనాడుకు చెందిన ప్రముఖ న్యాయవాది తమిళ వెందన్ చెన్నై నగర పోలీసు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. పిల్లలును అతికిరాతకంగా చంపడం నేరమని, అభిరామి మీద గూండా చట్టం కింద కేసు నమోదు చెయ్యాలని న్యాయవాది తమిళవెందన్ చెన్నై నగర పోలీసు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. గత శుక్రవారం సాయంత్రం సాటి చిన్నారులతో కలిసి ఆడుకుంటున్న సమయంలో అభిరామి ఆమె బిడ్డలు అజయ్ (7), కారుణిక (4)ను ఇంటిలోకి తీసుకెళ్లింది. తరువాత పాలల్లో విషం కలిసి చిన్నారులకు ఇచ్చింది. విషం కలిపిన పాలు తాగిన ఇద్దరు పిల్లలు కొట్టుమిట్టాడుతూ మరణించారని న్యాయవాది తమిళవెందన్ అన్నారు.

అజయ్, కారుణిక బెడ్ రూంలో కొట్టుమిట్టాడుతూ చివరిశ్వాస విడిచిపెట్టారు. కన్నబిడ్డలు కొట్టుమిట్టాడుతున్న ద ృశ్యాలను కామాంధురాలు కనికరం లేకుండా చూసింది. తరువాత బిడ్డలు చనిపోయారా ? లేదా ? అంటూ అభిరామి ద ృవీకరించుకుందని పోలీసుల విచారణలో ఇప్పటికే వెలుగు చూసిందని న్యాయవాది తమిళవెందన్ గుర్తు చేశారు. ఎవరినైనా హత్య చెయ్యాలని ప్లాన్ వేస్తే అది క్రిమినల్ కేసు అవుతోందని న్యాయవాది తమిళవెందన్ అన్నారు. ఇద్దరు బిడ్డలను హత్య చెయ్యడం, భర్తను హత్య చెయ్యడానికి ప్లాన్ వెయ్యడం క్షమించరాని నేరమని, అందుకే అభిరామి మీద గూండా చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాది తమిళవెందన్ డిమాండ్ చేస్తున్నారు. తన ఇద్దరు బిడ్డలు అజయ్, కారుణిక అంత్యక్రియలు నిర్వహించిన అభిరామి భర్త విజయన్ అలియాస్ విజయ్ ఇన్ని రోజులు సొంత ఊరిలోనే ఉన్నారు. ఇద్దరు బిడ్డలు హత్యకు గురై నేటికి (శనివారం) వారం రోజులు అయ్యింది. అభిరామి భర్త విజయన్ శనివారం చెన్నైలోని కుంద్రత్తూరులోని ఇంటికి వెళ్లాడు.

# సోషల్ మీడియాకు బై చెప్పిన సానియా

దుబాయ్ : క్రికెట్‌లో ఫేవరెట్ జట్లంటే ముందు వినిపించే పేరు భారత్ - పాకిస్తాన్. అభిమానులనే కాక యావత్ ప్రపంచం ద ృష్టిని ఆకర్షించే మ్యాచ్ ఏదైనా ఉందా అంటే అది దాయాదుల పోరే. ఇతర దేశాతో తలపడినప్పుడు వచ్చే ఫలితాలు ఎలా ఉన్నా పాక్ తలపడినప్పుడు మాత్రం మనోళ్లు కేవలం భారతే గెలవాలని ఆకాంక్షిస్తారు. ఆటగాళ్లు కూడా పాక్‌తో మ్యాచ్ అంటే సాధరణం కంటే కాస్తా ఎక్కువ టెన్షనే పడతారు. కానీ ఇప్పుడు అభిమానులు, క్రికెటర్ల కంటే ఎక్కువ టెన్షన్ పడుతున్నారు టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా.

సానియా పాక్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ నెటిజన్ సానియాను 'మీరు ఏ జట్టుకు మద్దతు తెలుపుతారు' అన్ని ప్రశ్నించారు. అందుకు సానియా కాస్తా భిన్నమైన సమాధానం ఇచ్చారు. తాను కొన్ని రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నట్లు తెలిపారు.

ఈ వియషం గురించి ఆమె మాట్లాడుతూ.. 'మ్యాచ్ ప్రారంభం కావడానికి 24 గంటలు కూడా లేదు. కొన్ని రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండటం మంచిది. లేకపోతే అడ్డమైన చెత్తవాగుడు వినాల్సి వస్తది. ఇదంతా వింటూ ఉంటే ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి కూడా జబ్బు పడాల్సిందే. మరి ప్రెగ్నెంట్ అయిన నా పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అందుకే కొన్ని రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉంటాను. కానీ మీరంతా ఒకటి గుర్తుంచుకొండి. ఇది కేవలం క్రికెట్ మ్యాచ్ మాత్రమే' అంటూ ట్వీట్ చేశారు. దుబాయ్ వేదికగా.. ఈరోజు సాయంత్ర 5గంటలకు భారత్-పాక్‌ల మధ్య మ్యాచ్ ప్రారంభం కానుంది.

# కవి సమయం

## 'లేవండి... మేల్కొనండి...'

జాతిని మేల్కొల్పి
జన్మించి
మనిషికి మూఢ విశ్వాసం
ప్రభల శత్రువని
మనసుని బలహీనపరచే
వినాశనకారి అని తెల్పి
వీటిని అధిగమింప
దివ్య ఉపనిషత్తులను
ఆశ్రయించమని
ప్రభోధించి
స్పందించే హృదయం
ఆలోచించే మెదడు
సహాయ పడే గుణం
యువతకు ప్రధమ లక్షణమని
ఓ... నా ధీర వత్సలారా...
లేవండి... మేల్కొనండి...
మహత్కార్యాలు సాధించడానికే
మనం జన్మించామని
యువకులను సంఘటిత పరచడానికి
తాను జన్మించానని
ఎలుగెత్తి చెప్పిన
మార్గదర్శకుడు
వివేకానందుడు.

...రచయిత
ఆర్.శంకర్
సెల్ నెం:9849213779

# పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: ద్వాదశి రా.2.44; శ్రవణం సా.5.12; రా.వ 9.37ల 11.23.

శుక్రవారం 21-09-2018

**మేషం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. పెద్దల సలహాను పాటించండి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. రాబడికి మించిన ఖర్చులు తప్పనిసరి చెల్లింపులు వల్ల ఆటుపోట్లు తప్పవు. మీ సంతానం ఉన్నత విద్యల కోసం కొత్తకొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. అవివాహితుల్లో నూత నోత్సాహం చోటుచేసుకుంటుంది. **వృషభం:** ఆర్థిక లావాదేవీలు, వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. ఇతరుల ముందు వ్యక్తిగత విషయాలు వెల్లడించడం మంచిది కాదని గమనించండి. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థుల మొండివైఖరి ఎంతో చికాకు కలిగిస్తుంది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. **మిథునం** : ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. బంధుమిత్రులతో సఖ్యత నెలకొంటుంది. స్త్రీలకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయి. ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు వాయిదా పడతాయి. రాజకీయ నాయకుల పర్యటనల్లో ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. **కర్కాటకం** : ప్రేమికుల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తుతాయి. ప్రయాణాలు చికాకు పరుస్తాయి. కొబ్బరి పండ్లు, పూల నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు కలిసిరాగలదు. హుందాగా మెలిగి అందరినీ ఆకట్టుకుంటారు. బంధువులతో సంబంధాలు మెరుగుపడతాయి. విద్యా సంస్థలలోని ఉపాధ్యా యులకు ఒత్తిడి అధికంగా ఉంటుంది. **సింహం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల కలయిక సాధ్యం కాదు. ఆహార వ్యవహారాల్లో మెలకువ వహించండి. అపరిచిత వ్యక్తులు తప్పుదారి పట్టించేం దుకు యత్నిస్తారు జాగ్రత్త వహించండి. మీ ప్రమేయం లేకున్నా మాటపడవలసి వస్తుంది. వైద్య రంగాల వారికి అన్ని విధాల కలిసిరాగలదు. **కన్య** : ఉపాధ్యా యులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. అనుకోకుండా పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాల్లో కొత్తకొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు. బంధువుల నుంచి సమస్యలు తలెత్తుతాయి. స్త్రీలకు అయిన వారి నుంచి ఒక ముఖ్య సమాచారం అందుతుంది. **తుల** : హుందాగా మెలిగి అందరినీ ఆకట్టుకుంటారు. విద్యా సంస్థలోని వారికి ఒత్తిడి, తిప్పట అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సహం లభిస్తుంది. విదేశాల్లోని అభిమానుల క్షేమసమాచారం ఆందోళన కలిగిస్తుంది. విద్యార్థులకు ఒత్తిడి, విశ్రాంతి లోపం వంటి చికాకులు ఎదురవుతాయి. **వృశ్చికం** :కుటుంబీకులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. చెల్లింపులు, చెక్కుల జారీలో జాగ్రత్త. దంపతుల మధ్య అకారణకలహం, చికాకులు తలెత్తుతాయి. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ బాధ్యతల్లో తప్పిదాలు దొర్లే సూచనలు ఉన్నాయి. దళారులు, బోగస్ సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలి. **ధనుస్సు** : స్త్రీలకు తల కళ్లు నరాలకు సంబంధించిన చికాకులు అధికమవుతాయి. కోర్టు వాజ్యాలు ఉపసంహరించుకుంటారు. మీ అతిథి మర్యాదలు అందరినీ సంతృప్తిపరుస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల్లో క్రమంగా నిలదొక్కు కుంటారు. చిన్ననాటి పరిచయస్తులను కలుసుకుంటారు. ఉమ్మడి వెంచర్లు, లీజు, ఏజెన్సీలకు అనుకూలం. చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. **మకరం** : సహోద్యోగుల సాయంతో ఒక సమస్య నుంచి బయటపడతారు. రుణాల కోసం అన్వేషిస్తారు. స్త్రీలకు నరాలు, కళ్లు దంతాలకు సంబంధించిన సమస్య లెదురవుతాయి. మీ సంతానం మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. ఆలయాలను సందర్శిస్తారు. **కుంభం** : కుటుంబ ఆర్థిక విషయాలు గోప్యంగా ఉంచండి. పొదుపు చేయాలన్న ఆలోచన ఫలించదు. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. బ్యాంకు పనుల్లో జాప్యం వల్ల ఇబ్బందులెదుర్కొంటారు. దూర ప్రయాణాలు అనుకూలిస్తాయి. స్వర్ణకారులు, బంగారు వ్యాపారులకు పని వారలతో చికాకులు తప్పవు. **మీనం** : గృహంలో ప్రశాంతత నెల కొంటుంది. రోజువారీ ఖర్చులే ఉంటాయి. పొదుపు పథకాలపై దృష్టిసారిస్తారు. సంబంధాలు, పరి చయాలు బలపడతాయి. పనులు నెమ్మదించినా అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం క్షేమం కాదు. సంతానం చదువుల పట్ల మరింత శ్రద్ధ వహించాలి.

# ర్యాలి క్షేత్రానికి అందుకే ఆ పేరు వచ్చిందట!



శ్రీమహావిష్ణువు లోక కల్యాణం కోసం ధరించిన రూపాలలో జగన్మోహిని రూపం ఒకటి. దేవతల నుంచి అమృతాన్ని దక్కించుకోవడానికి అసురులు ప్రయత్నిస్తూ వుండగా, వాళ్లకి అమృత భాండం చిక్కకుండా చేయడం కోసం స్వామి జగన్మోహిని రూపాన్ని ధరించాడు. అలా స్వామి తాను అనుకున్న కార్యాన్ని పూర్తిచేసిన తరువాత, పరమశివుడి కంటపడతాడు. జగన్మోహిని సౌందర్య విశేషం సదాశివుడిని ఆశ్చర్యచకితుడిని చేస్తుంది. విష్ణు మాయ కారణంగా ఆకర్షితుడైన శివుడు .. జగన్మోహినిని అనుసరి స్తాడు. ఆయన వెంబడిస్తుండటం గమనించిన జగన్మోహిని తన నడక వేగాన్ని పెంచుతుంది. అలా హడావిడిగా ఆమె వెళుతూ వుండగా ఆమె తలలో తురుముకున్న పుష్పం ఒకటి 'రాలి' పడిపోతుంది. లోక కల్యాణం కోసం వచ్చిన జగన్మోహిని తలలోని పుష్పం 'రాలి' పడిన ప్రదేశం కనుక, ఈ ప్రదేశానికి 'ర్యాలి' అనే పేరు వచ్చిందననేది ఒక కథగా చెబుతారు. ఒకే మూలమూర్తికి ముందు భాగంలో కేశవస్వామి దర్శనమిస్తూ ఉండగా, వెనుక భాగంలో జగన్మోహిని రూపం కనిపిస్తుంది. తూర్పుగోదావరి జిల్లాలోని ఆత్రేయపురం మండలం పరిధిలో ఈ క్షేత్రం అలరారుతోంది. అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన, విశేషమైన ఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

# చెన్నకేశవస్వామి మహిమ!



శ్రీమహావిష్ణువు .. శ్రీచెన్నకేశవస్వామిగా ఆవిర్భవించిన క్షేత్రాలలో ఒకటిగా 'ఉల్లిపాలెం' కనిపిస్తుంది. కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని మహిమాన్వితమైన క్షేత్రాలలో ఇది ఒకటిగా వెలుగొందుతోంది. 'నగరం' మండలంలోని ఈ క్షేత్రంలో శ్రీ భూనీలాదేవి సమేత చెన్నకేశవస్వామి పూజాభిషేకాలు అందుకుంటూ వస్తున్నాడు. ఇక్కడ స్వామి కొలువుదీరడం వెనుకనే ఆయన మహిమ ఎంతటిదో తెలుస్తుంది. పూర్వం ఇక్కడి గ్రామంలోని జమీందారుకి కలలో స్వామివారు కనిపించి తన జాడ తెలియజేసి, తనని ఈ గ్రామంలో ప్రతిష్ఠించి పూజించమని చెప్పాడట. అయితే ఇది సాధారణమైన కలే అనుకుని ఆయన తన దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నాడు. దాంతో మరుసటి రోజు రాత్రి ఆయనకి స్వామి మళ్లీ స్వప్నంలో కనిపించడమే కాకుండా, తాను చెప్పిన విషయాన్ని మరోమారు గుర్తుచేశాడట. అంతేకాకుండా వెంటనే తన మూర్తిని ఆ గ్రామానికి తరలించమంటూ తట్టి లేపాడట. అప్పుడు ఆయన ఆ పనికి పూనుకుని 'అల్లపర్రు'లోని స్వామివారి ప్రతిమను 'ఉల్లిపాలెం' చేర్చారట. అలా స్వామి తమ గ్రామానికి కోరి వచ్చాడు కనుక, ఇక్కడి ప్రజలంతా స్వామిని తమ ఇష్టదైవంగా భావిస్తుంటారు. అనునిత్యం ఆ స్వామిని కొలుస్తూ తరిస్తుంటారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## డెంగ్యూ, మలేరియా జ్వరాల నియంత్రణకు చర్యలు



భీమునిపట్నం : జి.వి.ఎం.సి కమీషనర్ ఆదేశాలు మేరకు ప్రస్తుతం డెంగ్యూ,మలేరియా వంటి రోగాలు ప్రబల చున్నందున ఈ నెల 22, 23 తేదీలలో జివిఎం.సి అన్ని వార్డుల యందు డెంగ్యూ,మలేరియా జ్వరాల నియంత్రణ కు తీసుకొనవలసిన చర్యల పై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం బుదవారం భీమిలి జోనల్ కార్యాలయం యు.సి.డి.విభాగం లో సాదికారి మిత్రాలు,ఆశా వర్కర్స్ ,జోనల్ సిబ్బంది లతో జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 22, 23 తేధీలలో సాదికారి మిత్రాలు,ఆశా వర్కర్స్ ,జోనల్ సిబ్బంది వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి తీసుకోవల్సిన జాగ్రత్తలు ప్రజలకు తెలియజేయాలని. జోనల్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమం లో టి.పి.ఓ మెహబూబా జాన్, ఎ.ఇ.లు ఈశ్వరరావు, ఇమ్మా నుయాల్, శానిటరీ ఇన్ స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పవిత్రోత్సవాల్లో భాగంగా

## ప్రత్యేక పూజలు



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి పవిత్రోత్స వాల్లో భాగంగా రెండవరోజున స్వామివారికి అంకురార్పణ ప్రధాన కలశ మండపం, పవిత్ర మండపం, వాస్తుమండపం మొదలుగు ప్రత్యేకపూజలు అర్చకస్వాములు జరిపారు.

## 37వవార్డులో నగరదర్శిని కార్యక్రమం



విశాఖపట్నం : 37 వవార్డు పరిధి లో గల ఇందిరానగర్-3 గ్రామం కొండవాలు ప్రాంతం లో 37 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు గారి అద్వర్యం లో నగరదర్శిని (నగర వికాసం) కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో గత కొన్ని రోజులకు ముందు జరిగిన నగరదర్శిని కార్యక్రమం లో ప్రజలకు గల ముఖ్యసమస్య కొండవాలు ప్రాంతం లో గల కాలువలు చెత్త తో పేరుకుపోవడం వలన దోమలు విపరీతం గా పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని గంకల అప్పారావు గారి కి తెలియజేసారు అయనవెంటనే స్పందించి సానిటరీ అధికారుల ద ృష్టి కి తీసుకువెళ్లి శుభ్రం చేయించారు .మరళ ఈరోజు సానిటరీ సిబ్బంది తో గ్రామం మొత్తం కాలువలు శుభ్రం చేయించారు ,అనంతరం అయన ప్రజలకు కొన్ని సూచనలు తెలియజేసారు ప్రతి ఒక్కరు తడిపొడి చెత్తను వేరుచేసి సానిటరీ సిబ్బంది ప్రతి రోజు ఇంటివద్దకు వచ్చినపుడు అందచేయాలని కాలువలో వేయరాదని ,వారం లో ఒకరోజు డ్రై డే పాటించి ఇంటిలో గల నీటి నిల్వలను శుభ్రపరచి కొంతసమయం ఖాళీగా ఉంచి తిరిగి నీటి ని నిల్వచేసుకోవాలని తెలియజేసారు. గ్రామం లో ప్రజలు దోమల కాటు వలన జ్వరాల బారినపడకుండా పరిశుభ్రం పై శ్రద్ధవహించాలని తెలియజేసారు ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవాల నారాయణస్వామి ,అధిక సంఖ్యలో మహిళలు,గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన... పరి



అనకాపల్లి : అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకుని షెటిల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా అనకాపల్లి అబ్దుల్ కలాం సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఈ క్రీడాపోటీలు నిర్వహించారు. మంగళవారం బుధవారం జగన్నాథ్ థియేటర్ దగ్గర ఉన్న రాజీవ్ గాంధి ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో విద్యార్థి విద్యార్థులు మొత్తం 74మంది పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు సర్వే జన ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కోరిబిల్లి పరమేష్ (పరి)చేతుల మీదుగా బహుమతి కార్యక్రమం జరిగింది. (రెఫరీ) మారిశెట్టి తారకేష్ అనకాపల్లి అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షులు ఆళ్ల ప్రవీణ్ కుమార్ పిల్లా అజయ్. మళ్ల లక్ష్మణ్. ఆడారి రవికుమార్. కర్రి భారత్. కాశింకోట ప్రసాద్ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియా నియంత్రణపై అవగాహన ర్యాలీ



అచ్యుతాపురం: డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే, పరిసరాల పరిశుభ్రత పాటించి దోమలను నియంత్రించాలని ఎంపీడీవో బలరాముడు అన్నారు. గురువారం మండల కార్యాలయం నుండి ప్రారంభించిన దోమలపై దండయాత్ర ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. దోమకాటు వలన డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని, వాటిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణహాని ఉందన్నారు. ఈ ర్యాలీలో పిహెచ్‌సి వైద్యాధికారిణి కనకమహాలక్ష్మి, ప్రశాంతి పాలిటెక్నిక్ ఛైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది లండా అప్పలకొండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 22న సామూహిక నిమజ్జనోత్సవం

అనకాపల్లి : పట్టణంలో ఈనెల 22న సామూహిక వినాయక నిమజ్జనోత్సవం నిర్వహించడం జరుగుతుందని నిమజ్జనోత్సవ కమిటీ వైస్ చైర్మన్ మందపాటి జానకిరామరాజు తెలిపారు. ఈసందర్భంగా నెహ్రూచౌక్ జంక్షన్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన గణేష్ విగ్రహాలను గుర్తించి, బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. పట్టణంలోని వినాయక నవరాత్రులు పూర్తి అయిన సందర్భంగా ఆ రోజు సాయంత్రం మూడు గంటల నుండి సామూహిక నిమజ్జనోత్సవం వేడుకలు ప్రారంభమవుతాయని ప్రతీ ఒక్కరూ గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.



**నిరుపేద టైలర్ కుటుంబానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అండగా నిలిచి మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సకు సీఎం సహాయనిధి నుంచి సాయం అందించారు. 15వవార్డు దొండపర్తికి చెందిన చుక్కా యాదగిరిరెడ్డి మోకాళ్ల మార్పిడికి సిఎం సహాయనిధి నుంచి రూ.81,000 ఎల్ఓసి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, మైలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.**

## భీమిలీ డివిజన్‌లో గ్రామదర్శిని కార్యక్రమం



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 15వ వార్డు రెల్లివీధి లో ప్రత్యేక అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది.

ఈ వార్డ్ ఉన్న క్వార్టర్స్ పూర్తిగా పాడ య్యాయని, దీనిని పడగొట్టి కొత్తవి నిర్మిం చాలని అలాగే అసంపూర్తిగా ఉన్న కమ్యూ నిటీ హాల్ ను పూర్తిచేయలని, మేధరవీధిలో మంచినీటి సమస్య బాగా ఎక్కువుగా ఉంద , బొరెవెల్ వేయాలని, కుళాయిలు ద్వారా నీటిని సరఫరా చేయాలని, స్త్రీ నిధి భవనం అసంపూర్తి నిర్మా ణంలో ఉన్నాదని, అలాగే గాడు వీధిలో కాలువలు, రోడ్డు లు వేయమని మహిళలు అదికారులను కోరారు. ఈ సమావేశం లో భీమిలి డివిజన్ టి.డి.పి అద్యక్షులు గంటా.నూకరాజు మాట్లాడుతూ 15వ వార్డులో ఇప్పటివరకు 3కోట్ల 52 లక్షలు రూపాయల పనులు అంచనా వేయడం జరిగిందని ప్రస్తుతం వాటి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు, గూడుపు రాజు, శ్రీను, కృష్ణారావు మాస్టర్, టి.పి.ఆర్.ఓ. శ్రీనివాస్ సి.ఓ. రమణ. పాల్గొన్నారు.

## ఘనంగా అక్కినేని జయంతి వేడుకలు



అనకాపల్లి : పద్మభూషణ్ దాదా ఫాల్కే అవార్డు గ్రహిత అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుకలు పట్టణంలో ఉత్తరాంధ్ర నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షులు మళ్ల సురేంద్ర ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా అక్కినేని వంశాభిమానులు పది మందిని సత్కరించారు.

95 వ జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిలుగా డాక్టర్ కెకెవిఎ నారాయణరావు పాల్గొని పేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు. బృందవన హొటల్లో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది సెప్టెంబర్ 20న ఇలా వేడుకలు జరుపుకుంటూ సీనియర్ అభిమానులను సత్కరించడం అభినందనీయ మన్నారు.

మళ్ల సురేంద్రకు ఈసందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, బుద్ద అప్పారావు మాస్టార్ నవీన్ ప్రసాద్, రాముయాదవ్, కొణతాల పూర్ణచంద్రరావు, మోనో శ్రీను తదితరులనుసత్కరించారు. పెద్ద ఎత్తున అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 38వవార్డులో ఈగల్ బాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు

### భారీ అన్న సమారాధన



విశాఖపట్నం : శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక చవితి మహోత్సవల్లో భాగంగా గ్రేటర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం 38 వ వార్డు బర్మా కాలనీ, అజయ్‌కలాం నగర్‌లో ఈగల్ బాయ్స్ అధ్యర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వ హిస్తున్నారు. ఇందులో భాగంగా గురు వారం భారీ అన్న సమారాధన జరిపిం చారు. ఈ క్రార్యక్రమనికి జన నాయ కుడు, సంఘసేవకుడు, ఉత్తర నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు బొగ్గుశ్రీను ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనం తరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పరువు హత్యలను నిరశిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన



నర్సీపట్నం : పరువు హత్యలను నిరశిస్తూ దళిత హక్కుల పోరాట సమితి, మహిళా సమాఖ్యల గురువారం సాయంత్రం నర్సీపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు డిసిహెచ్.రాజుబాబు, డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజులు మాట్లాడుతూ శాస్త్రసాంకేతిక రంగాలలో అగ్రభాగాన ఉన్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న భారతదేశంలో పరువు హత్యలు నిత్యకృత్యంగా జరుగుతున్నాయన్నారు. ఈ దాడుల్లో దళిత యువకులు ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులం రాజ్యం ఏలుతుందని, కులం కోసం ఎంతటి దారుణానికైనా అగ్రకులాలు ఎగబడుతున్నా యన్నారు. మాట్లాడుతూ ఈ నెల 14న మిర్యాలగూడలో ప్రణయ్ హత్య జరిగిన వారం రోజుల్లోనే హైదరాబాద్‌లో కులాంతర వివాహం చేసుకున్న కారణంగా కన్న తండ్రే కాలయముడై కూతురు మాధవిని హతమార్చడానికి ప్రయత్నించాడని అన్నారు. ప్రస్తుతం మాధవి యశోధ ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్లాడుతుందన్నారు. ఇటువంటి వారు తీవ్రవాదుల కంటే ప్రమాదమన్నారు. పోలీసు వ్యవస్థ దళితులను రక్షించడంలో తీవ్రంగా విఫలమైందన్నారు.

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
**Sabbavaram, Visakhapatnam (Dt.) 531035**
**Contract: 83090 08289**

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.)**
**2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )**
**2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.**
**Sabbavaram, Visakhapatnam (Dt). 531035**
**Contact: 9441426955, 7396221464**

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### గొటివాడలో 32 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



సబ్బవరం : మండలంలోని గొటివాడ గ్రామ పంచాయితీలో గురువారం గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ముందుగా 32 లక్షలు నిధులతో నిర్మించిన 9 సీసీ రోడ్ల కు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం గొటివాడ గ్రామ కాలనీలను పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 83 లక్షలు నిధులతో గొటివాడ కాలనీలో 2050 మీటర్లు సిసిరోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం దోమలపై దండయాత్ర విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పి.రామారావు, శాస్త్రీ, రమేష్, నాయకులు కొటాన అప్పారావు, మిడతాడ మహలక్ష్మినాయుడు, శరగడం శంకరరావు, దొడ్డి ప్రకాష్, బొండా సత్యారావు, కె.గెడ్డప్ప, కె.శ్రీను, గవర అప్పారావు, రేషిపూడి రమణ, మడ్డు సూర్యనారాయణ, మల్ల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**E.P.523 of 2017 in O.S.324 of 2004**
Between :
Dr. P. Venugopal ...Decree Holder
And
Dr. P. Nageswara Rao & 4 others ...Judgement Debtors
**NOTICE OF SETTLING THE TERMS OF PROCLAMATION OF SALE (ORDER XXI RULE 64 OF C.P.C)**
To,
**Judgement Debtors :**
02. **Smt. P. Lakshmi Manga,** W/o. Late. Nageswara Rao, Resident of D.No.36-45-38, Beside NH 5, Kancharapalem, Visakhapatnam.
03. **Dr. Palli Gopi,** S/o. Late Nageswara Rao, Hindu, Resi-do-
04. **Sri Palli Prasanth,** S/o. Late Nageswara Rao, Resi-do-
05. **Kum. Palli Deepthi,** S/o. Late. Nageswara Rao, Resi do
WHEREAS, in the above named suit 324 of 2004, the decree holder has applied for the sale of the property mentioned in the schedule below, you are hereby informed that the **25th day October, 2018** has been fixed for settling the terms of proclamation of sale.
**SCHEDULE OF THE PROPERTY**
Plot of land measuring 233.33 sq yds or 195.05 sq mts together with a RCC Building bearing D.No. 36-45-38 being Plot No.4 covered by S.No.31/4 of Kanchampalem Visakhapatnam and bounded as follows: **East**: Plot No.4 belonging to G.Jeathinamma, **South**: Plot No.10 with RCC House, **West** : Plot No.5, **North**: Road.
**K. PRABHAVATHI,** Advocate
G-8, A-Block, Ramalakshmi Estates, Pedawaltair, Visakhapatnam
Cell : 9440435309

## ప్రణయ హత్యకు నిరసనగా కొవ్వుత్తుల ర్యాలీ



తాళ్లరేవు: ప్రణయ హత్యను నిరసిస్తు దళితులు కొవ్వుత్తుల ర్యాలీ నిర్వహించారు. తాళ్లరేవు దళిత యునేటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాత్రి కొవ్వుత్తుల ర్యాలీ నిర్వహించారు. తాళ్లరేవు చెరువుగట్టు కూడలినుంచి సంతపేట వరకు పెద్దఎత్తున నినాదాలుచేస్తు ర్యాలీ నిర్వహించారు. ప్రణయ హత్య చేసిన వారిని ఉరితీయాలని మృతిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో అధ్యక్షులు దడాల జగదీశ్వరరావు, ఉపధ్యాక్షులు జక్కల చిన్నారి, దున్నా జగన్నధ రావు, దున్నా సత్యనారాయణ, కాకిలక్ష్మణసామి, జక్కల ప్రసాద్‌బాబు, గోడు భాస్కరరావు, దడాల బుజ్జిబాబు, టేకుమూడి ఈశ్వరరావు, వల్లు రాజుబాబు, వందలాదిమంది దళితులు, తదితరుల పాల్గొన్నారు.

## సత్వర వైద్య సేవలు అందించండి

పెద్దాపురం: వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైరల్, డెంగ్యూ వంటి వ్యాధి గ్రస్తులు ఆసుపత్రికి వచ్చిన వెంటనే వారికి తక్షణం వైద్య సేవలు అందించాలని పెద్దాపురం ప్రాంతీయ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బొడ్డుబంగారు బాబు అన్నారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంతో ఉండాలని, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించి వారికి అన్ని వేళలా వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఒ వసంతరాయుడు, వైద్యులు రవికాంత, సుదీప్తి, దీప్తి, కమిటీ సభ్యులు, బిక్కిన సాయినాథ, విరోధుల రాజేశ్వరరావు, నాని, లక్ష్మీ, ఆసుపత్రి సిబ్బంది, నుర్సులు పాల్గొన్నారు.

## దోమలతో ప్రభలే అంటువ్యాధులుపై అవగాహన



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో పంచాయతీ సెక్రటరీ రామ్ శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు, అంగనవాడీ టీచర్లు దోమలపై దండయాత్ర కార్యక్రమంలో భాగంగా దోమలతో ప్రభలే అంటువ్యాధులుపై గురువారం గ్రామంలో ఉన్న పుర వీధులలో డ్రైనేజీ కాలువలను,ఇంటి పరిసరాలను పరిశీలించి దోమల గురించి తీసుకోవసిన జాగ్రత్తలను, వాటి వల్ల వచ్చు వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ రామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు.

## నేరేళ్ళమ్మ అమ్మవారికి బంగారు ముక్కెర బహుకరణ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం గ్రామ దేవతగా విరజిల్లుతున్న శ్రీ నేరేళ్ళమ్మ అమ్మవారికి బంగారు ముక్కెరను తుని పట్టణానికి కి చెందిన దాసరి.మైథిలి అనే భక్తురాలు గురువారం సమర్పించారు.భక్తులకు చల్లని దీవెనలు అందించే శ్రీశ్రీశ్రీ నేరెళ్ళమ్మ అమ్మవారిపై అమితమైన విశ్వాసంతో దాసరి.మైథిలి సుమారు 6 గ్రాముల బంగారంతో ముక్కెర చేయించి అమ్మ వారి తన మొక్కును తీర్చుకున్నారు.అయితే ఈ బంగారు ముక్కెరను ఆలయ కమిటీ సభ్యులు,అర్చకుల సమక్షంలో శీశ్రీశ్రీ నేరేళ్ళమ్మ అమ్మవార్కి సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కృష్ణ , శ్రీనివాస్,కొల్లు.గణేష్ అర్చకులు పి.సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజాధనాన్ని దోపిడీచేస్తుంది

### సిఎం నారాయణసామి

యానాం: కేంద్రంలో అధికారంలోఉన్న బిజెపీ ప్రభుత్వం పెట్రోల్‌ను విదేశాలకు లీటరు 34 రూపాయాలుచొప్పున ఎగుమతిచేస్తూ ప్రజలకు మాత్రం లీటరు రూ. 90 వరకు ముక్కుపిండి వసూలుచేస్తూ ప్రజా ధనాన్ని పట్టపగలే దోపిడీ చేస్తుందని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి ఆరోపించారు. సింగపూర్ మలేసియా శ్రీలంకా నేపాల్ వంటి దేశాలకు లీటరు పెట్రోల్‌కు రూ. 34కు ఎగుమతి చేస్తుందని అన్నారు. అధిక పన్నులు వేసి ఇక్కడ ప్రజలనుంచి మాత్రం రూ. 90 వరకు వసూలుచేస్తుందన్నారు. రోజువారి ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువల ధరలు తారాస్థాయికి చేరుతున్నాయని సిఎం నారాయణసామి ఆందోళన వ్యక్తంచేశారు.

## మూడో రోజుకు చేరిన రిలేదీక్ష

యానాం: పుదుచ్చేరి పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో జనరల్ కేటగిరిలో అభ్యర్థుల అర్హత వయోపరిమితిని 22 నుండి 24 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేస్తు యానాం నిరుద్యోగ యువత చేపట్టిన రిలేనిరాహారదీక్ష మూడవ రోజు కొనసాగుతుంది. స్థానిక జెండా స్థంబం జంక్షనలో ఏర్పాటుచేసిన దీక్షా శిబిరంలో నిరుద్యోగ యువకులు దీక్ష చేపట్టారు. పలువురు నాయకులు, సంఘాలు ఈ దీక్షా శిబిరానికి మద్ధతు ప్రకటించి పాల్గొన్నారు.

## బాలభాను విద్యాలయంలో గణపతి పూజలు



విశాఖపట్నం: మురళీనగర్ బాలభాను విద్యాలయంలో విఙ్ఞాన గణపతిని కరెన్సీ నోట్లతొ ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతిని 121 కొబ్బరికాయలతో అభిషేకించారు. 500 లడ్డూలను భక్తులకు ప్రసాదంగా పంచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శుభశ్రీ ఎస్‌విఎస్‌ఎస్, పిఇటి రమణరావు, ఉపాధ్యాయులు సిహెచ్. ప్రవీణ్, ఎం. లక్ష్మీ, విశ్రాంతి హిందీ పండిట్ శ్యామలా, తెలుగు పండిట్ వెంకటలక్ష్మీ, లక్ష్మీ, భవాని, శారదా, పద్మజా, విజయలక్ష్మీ, మరియు కాలనీ వాసులు, భక్తులు తదితరుల పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ధారుణం

తాళ్లరేవు: ప్రభుత్వం ఉద్యోగులకు ప్రాణ సంకటంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలంటూ వెళ్ళిన ఉద్యోగులు, ఉపాధ్యాయులను అక్రమ అరెస్టుచేయడం ధారుణం అన్ని జిల్లా బహుజన టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎలిపే నాగేశ్వరరావు, బచ్చు చంద్రశేఖర్‌లు అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని చాలా కాలంగా వివిధ రూపాలలో నిరసనలు తెలియజేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్ళినవారిని అరెస్టుచేసి బయభ్రాంతులకు గురిచేయడం ధారణం అన్నారు. హక్కుల కోసం నిరసనతెలియజేసే హక్కు రాజ్యాగం కల్పించిందని వాటిని కాలరాయడం ప్రభుత్వానికి మంచిదికాదన్నారు. ఇప్పటికైనా ఉద్యోగు, ఉపాధ్యాయుల ఇబ్బందిని దబుష్టిలోపెట్టుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోకుంటే ఆందోళన మరింత ఉధృతచేస్తామని వారు హెచ్చరించారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

అమలాపురం: వివిధ ప్రజాసేవా కార్యక్రమాల్లో పాలు పంచుకొంటూ ఆపదలో ఉన్నవారికి చేయుతనివ్వడంలో మాజీ కౌన్సిలర్ మామిడిపల్లి రాంబాబు(రాము) ముందుంటారని మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణు అన్నారు. గురువారం స్థానిక షేషశైన మైనర్స్ పార్టి గండువీధి, జరిగిన మామిడిపల్లి రాము జన్మధినవేడులకు ముఖ్యఅతిధిగా హజరై విష్ణు మాట్లాడారు.

## ఓటర్‌గా నమోదు అంశాలపై రాజకీయ పార్టీలతో సమావేశం



శ్రీకాకుళం : శ్రీకాకుళం ఆఫీస్‌లో నియోజక వర్గంలో అన్ని రాజకీయ పక్షాల నేతలతో ఓటర్ నమోదు , మరియు అర్హులైన అందరకి ఓటర్‌గా నమోదు అనే అంశాల పై రాజకీయ పార్టీల సలహాలు సూచనలు కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన శ్రీకాకుళం వీ.ఎ.రమణ. అనంతరం నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రజలకు, రాజకీయ పార్టీలకు, ముఖ్యముగా యువతకు మంచి అవకాశం కలిపించిందని అందుకు వారికీ ధన్యవాదాలు అని , 18 సం, నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, అందుకోసం అందరం కృషి చేద్దామని, అలాగే ప్రభుత్వ యంత్రాంగం కూడా ప్రతి సోమవారం గ్రీవెన్స్ దగ్గర, కళాశాలలు, హాస్టల్స్ మరియు నగరంలో ముఖ్య కూడళ్లలో (5 డివిజన్స్‌కు కలిపి ఒక ఏరియాలో) ఓటర్ అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహించి ఓటర్ నమోదు కానివారిని నమోదు చెయ్యలని కోరారు, రాబొయే ఎన్నికలకు ఇది చివరి అవకాశం అని అక్టోబర్ 31 ఆఖరు తేదీ అని అన్ని వర్గాల ప్రజానీకం , రాజకీయ పార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెంకటేష్ పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో శ్రీకాకుళం ఎంఆర్‌ఓ మురళికృష్ణ, ఎలక్షన్ సతీష్ , నియోజకవర్గం లో ఉన్న రాజకీయ పక్షాల నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

## ప్రణయ్ హత్యకు నిరసనగా బహిరంగ ర్యాలీ



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఇటీవల జరిగిన తెలంగాణలోని మిర్యాలగూడలో ప్రణయ్ కుమార్ అనే యువ కుడిని పరువు హత్య చేయడాన్ని నిరసిస్తూ గురువారం దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.స్థానిక రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి దళిత నాయకులు తొలుత పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి హత్యను నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం సత్యదేవుని తొలిపావాంచా నుండి వాహనాల సత్రం పుర వీధుల గుండా నినాదాలు చేస్తూ హత్యకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోషులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా కఠిన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ పార్లమెంటరీ విభాగం జిల్లా అధ్యక్షుడు శెట్టిబత్తుల.కుమార్ రాజా, బీఎస్పీ. ప్రసాద్, బత్తుల.రవికుమార్, తాటిపాక.కృష్ణ, పి. నాగార్జున, టి.కొండబాబు, తాడి.ఏసు, సోమరాజు, కొవ్వాడ.వీరబాబు మరియు దళిత యువజన సంఘం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎమ్ రిలీఫ్ ఫండ్ అందజేత



రావులపాలెం: ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఆరోగ్యవంతమైన సమాజం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మాజీ శాసన సభ్యులు బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ అన్నారు. గురువారం మండల పరిధి లక్ష్మీపోలవరంలో ఇటీవల అనారోగ్యానికి గురైన కాసాని శ్రీనివాసును పరామర్శించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 30 వేలు బాండును అందజేసారు ఈ సందర్భముగా ఆయన వ ా ట్లా డ ు త ా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆ కుటుంబంలో పెద్దకొడుకుగా ఉంటానని ఇచ్చిన మాట నెరవేరుస్తున్నారని తెలిపారు. ఈయన వెంట ఏ ఎమ్‌సి డైరెక్టర్ కోనాల వెంకట్రావు, కడలి వెంకటరమణ, అత్తిలి వెంకటేశ్వరరావు, వనుము నాగరాజు, దొమ్మేటి శ్రీనివాస్, పల్లికొండ నాగేశ్వరరావు, కుసుమే సురేష్, చల్లాబత్తుల చంటి తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ....ఉత్తరాంధ్రాపై ప్రభుత్వం కక్ష సాధింపు



**మొదటిపేజీ తరువాయి :**

ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పలు తీర్మానాలను ప్రవేశ పెట్టి ఆమోదిచారు. ఈ కార్యక్రమంలో భాజాపా జాతీయప్రధాన కార్యదర్శులు రామ్ మాధవ్, అరుణ్‌జైన్, జాతీయ సహాయ కార్యదర్శి జి.సతీష్, జాతీయ కార్యదర్శి మురళీధరన్, ఏపి ఇన్‌చార్జి సునీల్ దియాధరన్, జాతీయ కార్యదర్శి సత్యకుమార్, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, జాతీయ అధికార ప్రతినిధి జివిఎల్ నరసింహారావు, జాతీయ మహిళామోర్చా ఇన్‌చార్జి దగ్గుపాటి పురందేశ్వరి ఆపార్టీ పార్లమెంటు సభ్యులు కె.హరిబాబు,గోకరాజు గంగరాజు,శాసన సభ్యులు ఆకుల సత్యనారాయణ,మాణిక్యాలరావు,విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర కార్యదర్శులు,రాష్ట్ర పదాధికారులు, 13 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు

రావులపాలెం: మండలంలో వరసిద్ది వినాయక నవరాత్రి మహొత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. స్థానిక ఆదిలక్ష్మి నగర్‌లో వరసిద్ది వినాయక నవరాత్రి మహొత్సవాలు మంతెన రవిరాజు ఆధ్వర్యంలో టిటిడి వేద పండితులు పెడసనగంటి సీతారామమూర్తి శర్మ అవధాని బ్రహ్మత్వంలో సశాస్త్రీయంగా జరుగుతున్నాయి. మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో చలువ పందిర్లతో వెలసిన వినాయక ప్రతిమలకు భక్తులు అశేషంగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకుంటున్నారు. అదేవిధంగా పండితులు గురువారం భక్తులచే ధూపసేవ, ధూప హారతి, ఏక హారతి, పంచ హారతి, నక్షత్ర హారతి, కుంభ హారతి, మహా హారతి కార్యక్రమాలు అత్యంత వైభవంగా శాస్త్రోక్తముగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామికి నీరాజన మంత్ర పుష్పములు సమర్పించారు. ఆలయ ప్రాంగణమంతా వినాయక నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో వెలగల కాశిరెడ్డి, ఆకుల వెంకటేశ్వరరావు, ద్వారంపూడి వెంకటరెడ్డి, కొవ్వూరి వంశి కృష్ణారెడ్డి, ద్వారంపూడి వెంకటరెడ్డి, శ్రీకాకుళపు సుబ్బారావు, వరగోగుల వెంకటేశ్వరరావు, గోటేటి మార్కండేయులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## సుపారి ఎవరికోసం?



ఆర్ఎక్స్ 100 చిత్రంతో చక్కటి విజయాన్ని అందుకున్నారు యువహీరో కార్తికేయ. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం సుపారి. జె.మోహన్‌కాంత్ దర్శకుడు. శ్రీ కేయస్ఆర్ క్రియేషన్స్ పతాకంపై కె.శంకర్‌రాజ్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాల్ని జరుపుకుంటున్నది. దర్శకుడు చిత్ర విశేషాల్ని తెలియజేస్తూ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. సుపారి ఎవరు ఎవరికి ఇచ్చారు? దానివల్ల చోటుచేసుకున్న సంఘటనలేమిటన్నది ఆసక్తిని పంచుతుంది. వరంగల్, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపాం. త్వరలో ఫస్ట్‌లుక్‌తో పాటు టీజర్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. ఛత్రపతి శేఖర్, గబ్బర్‌సింగ్ చంద్ర, సూర్య తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జయ జి రామిరెడ్డి, సంగీతం: రాజు, సమర్పణ: పండు యాదవ్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: జె.మోహన్‌కాంత్.

## అందమైన అమ్మాయితో రొమాన్స్



నాగార్జున, నాని హీరోలుగా నటిస్తున్న మల్టీస్టారర్ చిత్రం దేవదాస్. వైజయంతి మూవీస్, వయాకామ్ 18 పతాకాలపై అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు. రష్మిక మందన్న, ఆకాంక్షసింగ్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ నెల 20న ఈ చిత్ర గీతాలు విడుదలకానున్నాయి. సోమవారం కథానాయికల పాత్రలకు సంబంధించిన లుక్‌లు విడుదలయ్యాయి. చాలా రోజుల తర్వాత నా పక్కన ఒక అందమైన అమ్మాయి... మళ్లీ రొమాన్స్ అంటూ ఆకాంక్షసింగ్ లుక్‌ను ట్విట్టర్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు నాగార్జున. ఈ సినిమాలో జాహ్నవి అనే పాత్రలో ఆకాంక్షసింగ్ నటిస్తున్నది. దీనితో పాటు సినిమాలోని రష్మిక మందన్న ఫస్ట్‌లుక్‌ను నాని ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు. ఇయర్ ఫోన్స్ పెట్టుకొని చిరునవ్వులు చిందిస్తున్న రష్మిక లుక్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. రష్మిక ఫొటోకు తొలిసారి మిమ్మల్ని మెట్రోలో చూసినప్పుడే లోపల ఏదో రింగ్ అయ్యింది. పూజగారు మళ్లీ ఎప్పుడూ అనే వ్యాఖ్యను జోడించారు నాని.

ఈ సినిమాలో దేవ అనే మాఫియా డాన్‌గా నాగార్జున, డాక్టర్ దాస్‌గా నాని కనిపించబోతున్నారు. నిర్మాత మాట్లాడుతూ బాలీవుడ్ నిర్మాణ సంస్థ వయాకామ్ 18 ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా ఉంది. ఆడియో పార్టీని ఈ నెల 20 హైదరాబాద్‌లో వైభవంగా జరుపుతాం. ఈ నెల 27న చిత్రాన్ని విడుదలచేస్తాం అని తెలిపారు. సీనియర్ నరేష్, బాహుబలి ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: శ్యామ్‌దత్, సంగీతం: మణిశర్మ.

## నన్ను అలా చూస్తే నా తమ్ముడు భరించలేడు..



శృంగార తార సన్నిలియోన్ బాలీవుడ్ తెరపై ఓ సంచలనం. పోర్న్ స్టార్ గా వెలుగు సంచలనం స ృష్టించి బాలీవడ్ లోకి వచ్చే సాహసం చేసింది. సాహసం చేయడం మాత్రమే కాదు విజయం సాధించింది కూడా. సన్నీ లియోన్ జీవితంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. అనుకోని పరిస్థితుల్లో పోస్ట్ స్టార్ గా మారిన సన్నీలియోన్ ఇప్పుడు బాలీవుడ్ స్టార్ గా రాణిస్తోంది. సన్నీ లియోన్ బయోపిక్ వెబ్ సిరీస్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. కరణ్ జీత్ కౌర్ ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ సన్నీలియోన్ సీజన్ 1 ఇప్పటికే ప్రసారం అయింది. తాజగా సీజన్ 2 కూడా ప్రారంభించారు. సన్నీలియోన్ బయోపిక్ తొలి సీజన్ లో ఆమె పుట్టి పెరిగిన విశేషాలు, బాల్యం, ఆ తరువాత యుక్తవయసులు వచ్చాక పోర్న్ ఇండస్ట్రీలోకి ఎలా ప్రవేశించింది వంటి అంశాలని ఆసక్తికరంగా చూపించారు. తాజగా సెకండ్ సీజన్ ప్రారంభం అయింది. సెకండ్ సీజన్ లో తన భర్త డానియల్ వెబర్ తో పరిచయం ప్రేమ వంటి సంగతులు చూపించబోతున్నారు.

# ‘రాష్ట్ర విభజనకు అనుకూలమని చెప్పింది ఈయనే’

## అశోక్ గజపతిరాజుపై బొత్స సత్యనారాయణ ధ్వజం



విజయనగరం: ఏపీలో టీడీపీ ప్రభుత్వం దోచుకుందాం.. దాచుకుందాం అనే రీతిలో పరిపాలన కొనసాగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. గురువారం విజయనగరంలో వైఎస్సార్ సీపీ విస్త ృత స్థాయి సమావేశానికి ఆయనతో పాటు, పెనుమత్స సాంబ శివరాజు, కోలగట్ల వీర భద్రస్వామి, పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. సమావేశం అనంతరం బొత్స మీడియాతో మాట్లాడారు. పట్టణానికి చెందిన రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్ క్రిష్ణ రంగారావు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజులపై నిప్పులు చెరిగారు. ఇంకా ఏమన్నారంటే ఆయన మాటల్లోనే..

**సుజయ్.. దందాలు చేసుకోవడానికే**

బొబ్బిలి రాజావారూ జిల్లా అభివ ృద్ధి కోసం పార్టీ మారుతున్నామన్నారు. ఈ మూడు సంవత్సరాలలో ఈ అభివ ృద్ధి చేశామని ధైర్యంగా చెప్పండి. తలదించుకుని మీ ముందు నిలబడతా. ఆస్తులు కాపాడుకోవడానికి, దందాలు చేసుకోడానికి మీరు పార్టీ మారారు సుజయ్. ఇక అశోక్ గజపతిరాజు మీరు జిల్లాకు చేసింది శూన్యం. కేంద్ర మంత్రిగా ఉండి హెూదా కోసం ఎప్పుడైనా మాట్లాడారా? కాంగ్రెస్ మోసం చేసిందని తీవ్ర ఆరోపణలు చేసి.. నేడు అదే కాంగ్రెస్‌తో ఎలా జతకడతారు? రోశయ్య మీటింగ్‌లో రాష్ట్ర విభజనకి అనుకూలమని చెప్పింది ఈయన గారే. భోగా పురం ఏయిర్‌పోర్టు టెండర్లు రద్దు చేసి ప్రయివేట్ వారికి ముడుపులు తీసుకుని అప్పజెప్పాలను కోవడం వాస్తవం కాదని.. మీ ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి ముందు ప్రమాణం చేసి చెప్పే ధైర్యం ఉందా?

**ఇంటికో రేటు.. పెన్షన్‌కో రేటు వసూలు**

మేం జిల్లా కేంద్రంలో జేఎన్టీయూ, ఆంధ్రా యునివర్సిటీ, కాలేజీలు, జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేశాం.. మీరేం తెచ్చారో చెప్పండి? పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి రామతీర్థ సాగర్‌ని మా హయాంలో మొదలు పెట్టాం. టీడీపీ నేతలు నేటికి పూర్తి చేయలేకపోయారు. ఇంటికో రేటు పెన్షన్‌కో రేటు పెట్టి వసూలు చేస్తున్నారు. టీడీపీ నాయకులు తాతగారి ఆస్తుల్లా 1300 కోట్లు అప్పనంగా చెల్లించారని కాగ్ బయటపెట్టింది. సీఎంకి ప్రయివేట్ సంస్థలకు వాటాలు నచ్చకే అగ్రిగోల్డ్ ఆస్తుల వేలం తేలట్లేదు. తోటపల్లి వద్ద పడుకుని పూర్తి చేశానని చంద్రబాబు అనడం హాస్యాస్పదం.

**సంక్షేమ రాజ్యం రావాలంటే..**

ప్రజల కష్టాలను దగ్గర నుంచి చూసి వారికి ఓ భరోసాని ఇవ్వడానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నారు. 11 జిల్లాల్లో పాదయాత్ర పూర్తి చేసుకుని విజయనగరం జిల్లాకు చేరుకోనున్నారు. వైఎస్ జగన్‌కు కుర్చీ మీద తపన ఆరోపణలు చేస్తున్నారు. నిజం జగన్‌కి కుర్చీ కావాలి. పదవి ద్వారానే ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయగలరు. సంక్షేమ రాజ్యం రావాలంటే వైఎస్ జగన్ సీఎం కావాలి.. కావాల్సిందే. విజయనగరం జిల్లాలో జననేత మూడు వేల కిలోమీటర్ల మైలురాయికి చేరుకోవడం చారిత్రాత్మకం.

# కేసీఆర్ కాంగ్రెస్ పార్టీనీ మోసం చేశారు

## - తెలంగాణ సాధనలో తెరాస పాత్ర శూన్యం

## - కాంగ్రెస్ నేత గులాంనబీ ఆజాద్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధనలో తెరాస పాత్ర ఏమిలేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గులాంనబీ అజాద్ స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోరాడటంతోనే ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని అజాద్ గాంధీభవన్‌లో మాట్లాడుతూ తెలిపారు. తమ ఎంపీలు అధికార పార్టీలో ఉండి కూడా రాష్ట్రం కోసం పోరాటం చేశారని... ఇందులో తెరాస పాత్ర శూన్యమన్నారు. తెరాస.. హైదరాబాద్, దిల్లీలో ప్రకటనలు చేయడం తప్ప చేసేందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండడం వల్లే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు.

లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కేసీఆర్... ఈ నాలుగేళ్లలో ఖాళాగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులనే భర్తీ చేయలేకపోయారని, ఇంక కొత్త ఉద్యోగాలు ఎక్కడ భర్తీ చేస్తారని ఆజాద్ ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కువ అబద్ధాలు, తప్పుడు ప్రకటనలు ఇచ్చేది కేసీఆరేనని విమర్శించారు. విద్యార్థులు, యువతను కేసీఆర్ మోసం చేశారని, ముస్లింల రిజర్వేషన్ల అంశంలోనూ మోసానికి పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణ ఇస్తే తెరాసను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని చెప్పి తమనూ మోసం చేశారని తెలిపారు. పార్లమెంటులో మోదీ సర్కారుకు మద్దతిస్తున్న కేసీఆర్.. రాష్ట్రంలో మాత్రం తిడుతూ ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంలో ఎవరుంటే వారితో అంటకాగడం ఎంఐఎం పార్టీకి అలవాటని విమర్శించారు. వారసత్వ రాజకీయాలపై ఆయన స్పందిస్తూ.. ఇందిరాగాంధీని ఆమె తండ్రి, రాజీవ్‌గాంధీని ఆయన తల్లి ప్రధానిగా నియమించలేదని వ్యాఖ్యానించారు.

# ఎయిరిండియా డైరెక్టర్‌గా పురందేశ్వరి



దిల్లీ: ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిరిండియా స్వతంత్ర హోదా డైరెక్టర్‌గా ఆంధ్రప్రదేశ్ భాజపా నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి నియమితులయ్యారు. మూడేళ్ల పాటు పురందేశ్వరి స్వతంత్ర హోదా కలిగిన డైరెక్టర్ పదవిలో కొనసాగనున్నారు. పౌర విమానయాన శాఖ ప్రతిపాదనకు కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలపడంతో.. డీవోపీటీ ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

# భారత్‌పై అమెరికా ప్రశంసలు

## ఉగ్రవాదంపై అమెరికా వార్షిక నివేదిక

వాషింగ్టన్: ఉగ్రవాద నిరోధానికి భారత్ తీసుకుంటున్న చర్యలపై అమెరికా ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది. పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థలు భారత్‌లో దాడులకు దిగుతుండటంపై ఆందోళన వ్యక్తంచేసింది. తాజాగా డొనాల్డ్ ట్రంప్ సర్కారు ‘ఉగ్రవాదంపై అమెరికా వార్షిక నివేదిక’ను విడుదల చేసింది. దేశీయంగా ఉగ్రదాడులను అరికట్టడానికి క ృషి చేయడంతో పాటు అమెరికా వంటి ఇతర దేశాలతో కలిసి ఉగ్రపీడ నిరోధం కోసం భారత్ పని చేస్తోందని పేర్కొంది. ‘2017లో భారత్‌లోని జమ్మూకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాలు ఉగ్రదాడులకు గురయ్యాయి. అలాగే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు కూడా భారత్‌లో ఉన్నాయి’ అని తెలిపింది.

‘పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థల వల్ల భారత్ ఉగ్రదాడులకు గురైంది. అలాగే, మావోయిస్టుల దాడులు కూడా జరిగాయి. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న ఉగ్రదాడులకు పాక్ కేంద్రం కావడం గర్హనీయం. సరిహద్దుల్లో దాడుల నిరోధంపై చర్యలు తీసుకుంటోంది. ఉగ్రమూకల ఆపరేషన్‌లను సమర్థవంతంగా విఫలం చేస్తోంది’ అని అమెరికా తన నివేదికలో పేర్కొంది. గత ఏడాది డిసెంబరులో దిల్లీలో జరిగిన సమావేశంలో ఉగ్రవాదుల నిరోధం కోసం తీసుకుంటున్న చర్యలను భారత్ తమకు వివరించిందని చెప్పింది. అదే సమయంలో భారత్-అమెరికా కలిసి అల్‌ఖైదా, ఐఎస్ఐఎస్, జైషే మొహమ్మద్, లష్కరే తోయిబా, డీ-కంపెనీ వంటి ఉగ్రవాద సంస్థల కట్టడికి చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశాయని పేర్కొంది.

ఐఎస్ఐఎస్, అల్‌ఖైదా వంటి ఉగ్రవాద సంస్థలు చేస్తున్న హెచ్చరికలను గుర్తిస్తూ తీసుకోవాల్సిన చర్యలపై భారత్ చురుకుగా వ్యవహరిస్తోందని తెలిపింది. 2016 జులైలో బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో హెూలే ఆర్టిసర్ బేకరీ వద్ద ఉగ్రదాడి జరిపిన జమాత్-ఉల్-ముజహిదీన్

(జేఎంబీ) నాయకుడు మొహమ్మద్ ఇద్రిస్‌ను గత ఏడాది మార్చి 8న కోల్‌కతాలో అరెస్టు చేయడం.. భారత్ ఉగ్రవాద నిరోధంపై సమర్థవంతంగా తీసుకుంటోన్న చర్యలకు ఓ ఉదాహరణగా నిలుస్తోందని అమెరికా ప్రశంసించింది.

చదవండి ... చదివించండి
**విజయభాను**

# సాహసవీరుడు.. మాచవరం కుర్రాడు..

## *కేరళలో 23 మంది వరద బాధితులను కాపాడిన గోపీనాథ్*



అమరావతి : జయ జవాన్.. జయ కిసాన్.. అని మాజీ ప్రధాని లాల్‌బహదుర్దార్‌శాస్త్రీ అన్న మాటలివి. తల్లిదండ్రులు భూమాతనే నమ్ముకుని పది మందికి అన్నం పెడుతుండగా.. వారి పుత్రుడు దేశ సేవలో నిమగ్నమయ్యారు.. పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన మహంకాళి గోపీనాథ్ కేరళ వరదల్లో చిక్కుకున్న బాధితులను రక్షించడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఆ సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు గోపీనాథ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

పొన్నూరు: పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన మహంకాళి శ్రీనివాసరావు, వైజయంతి దంపతులకు ఇద్దరు కొడుకులు. పెద్దవాడు గోపినాథ్. ఇంటర్మీడియెట్ విద్యార్థతతో 2012 జనవరిలో కోస్టుగార్డు ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రస్తుతం కొచ్చిన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గత నెలలో కేరళ రాష్ట్రంలో వరదలు ఆ ప్రాంతాన్ని అల్లకల్లోలం చేశాయి. ఆ సమయంలో హెలీకాప్టర్ ద్వారా వరదల్లో చిక్కుకున్న బాధితులను రక్షించేందుకు యర్నాకులం ప్రాంతానికి వెళ్లారు. ఆ సమయంలో కొబ్బరిచెట్లు, కరెంటు తీగలు ఉండటంతో హెలికాప్టర్ కిందకు దిగడానికి అవకాశం లేకుండా పోయింది. నిచ్చెన సహకారంతో ధైర్యంతో గోపీనాథ్ ముందడుగు వేశాడు. భవనాలపైన ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సాయం కోసం ఎదురుచూస్తున్న 23 మందిని పైకి ఎక్కించి సురక్షిత ప్రాంతానికి తీసుకువెళ్లాడు. అంతమంది ప్రాణాలను రక్షించడంలో క్రియాశీలక పాత్ర పోషించడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని గోపినాథ్ న్యూస్‌టుడేకు తెలిపారు.

సీఎం అభినందనలు..

బుధవారం వెలగపూడి సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో మహంకాళి గోపినాథ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.గోపినాథ్ సాహసమే యువతకు ఆదర్శమని సీఎం ప్రశంసించారు. బాధితులను రక్షించడంలో క్రియాశీలక పాత్ర పోషించడం మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తదితరులు గోపీనాథ్‌ను అభినందించారు.

# అక్టోబర్ 2న నిరుద్యోగ భృతి పంపిణీకి ఏర్పాట్లు

యువ నేస్తం పథకం కింద జిల్లాలో 85 వేల యువత నమోదు

ప్రజా సాధికార సర్వే లో పేర్ల నమోదు కై ప్రత్యేక డ్రైవ్

జాతీయస్థాయిలో మంచి గుర్తింపు పొందిన చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుక పథకాలు

అన్ని గ్రామాలలో సిసి డ్రైన్లు నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళిక

జనవరిలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో అర్హులందరికీ పించన్లు, రేషన్ కార్డులు, ఇల్లు మంజూరు

## - జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం : అక్టోబర్ 2న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో యువ నేస్తం పథకం కింద నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్కుమార్ తెలిపారు. గురువారం సబ్బవరం మండలం గొట్టివాడ గ్రామంలో నిర్వహించిన గ్రామదర్శి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నేస్తం పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 85 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. అయితే వారిలో సుమారు 45 వేల మంది వరకు ప్రజాసాధికారిక సర్వేలో తమ పేరు నమోదు చేసుకో లేదన్నారు. వీరందరి పేర్లు ప్రజా సాధికారత పోర్టల్ లో నమోదు చేసేందుకు వీలుగా త్వరలో అన్ని నియోజకవర్గాల్లో స్పెషల్ డ్రైవ్ ను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అమలుచేసే పలు పథకాలకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుక తదితర పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు పరిచేందుకు పలు రాష్ట్రాలు ముందుకు వస్తున్నాయన్నారు. జిల్లాలో అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, గృహాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకున్నట్లయితే జనవరిలో జరుగనున్న జన్మభూమి కార్యక్రమంలో వారి కూడా మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇదే ఆదేశాలను జారీ చేశారని ఆయన తెలిపారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, అంగన్వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు నిర్మించామన్నారు. స్మశానవాటికను అభివృద్ధి పరిచా మన్నారు. అయితే అన్ని గ్రామాల్లో సీసీ డ్రైన్ల నిర్మాణం చేసేందుకై కార్యాచరణ ప్రణాళికను రూపొందించా మని, రానున్న ఆరు మాసాల్లో ఈ సీసీ డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అంతకుముందు గొట్టివాడ కాలనీలో రూ. 32 లక్షలతో నిర్మించిన 9 సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. కాలనీలో పర్యటిస్తూ మురుగు నీటి కాలువలను పరిశీలిస్తున్న, పారిశుద్ధ్య కార్యక్రమాలు మరింత పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో మురుగునీటి కాలువ నిర్మాణానికి 83 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన స్వచ్ఛ భారత్ ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. పెందుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీ పిడి దయానిధి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తిరుపతి రావు, సబ్బవరం తాసిల్దారు, మండల అభివృద్ధి అధికారి, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమ పాల్గొన్నారు.



సెంట్రల్ సీటు విషయంలో

# రెండో ఆలోచన లేదు

- మాజీ మంత్రికి షాకిచ్చిన వంగవీటి రాధా

- తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని పార్థసారథి హితవు

- పార్టీ అధినేతకు తెలపనున్న చర్చల సారాంశం

- మూడు రోజుల పాటు వేచి చూసి నిర్ణయం - రాధా



ఫైల్ ఫోటో

విజయవాడ: వంగవీటి రాధాకృష్ణ తీవ్ర అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏపీ ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత పార్థసారథిని రంగంలోకి దించారు. గురువారం రాధతో ఆయన భేటీ అయ్యారు. టిక్కెట్ విషయమై చర్చించారు. ఎవరితో విభేదాల్లేవు.. జగన్ ఆదేశిస్తేనే ! విజయవాడ సెంట్రల్ సీటు మార్పుకు గల కారణాలు, విజయవాడ తూర్పులో పోటీ చేయమనడానికి గల కారణాలను ఆయనకు తెలిపారు. వైసీపీ అధిష్టానం తరపున పార్థసారథి.. రాధతో చర్చలు జరిపారు. కానీ వైసీపీకు చుక్కెదురైంది. సెంట్రల్ సీటు విషయంలో ఎట్టి పరిస్థితుల్లో తగ్గేది లేదని, రెండో ఆలోచన లేదని రాధాకృష్ణ తేల్చి చెప్పారు. తొందరపాటు నిర్ణయాలు వద్దు విజయవాడ సెంట్రల్ సీటులో మరో ఆలోచన లేదని వంగవీటి రాధాకృష్ణ గట్టి షాకివ్వడంతో.. పార్థసారథి ఆయనకు పలు సూచనలు చేశారు. ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని హితవు పలికారు. వంగవీటి రాధాతో జరిగిన చర్చల సారాంశాన్ని ఆయన పార్టీ అధినేత వైయస్ జగన్కు తెలపనున్నారు. అందుకే మధ్యవర్తిగా పార్థసారథి తనకు విజయవాడ సెంట్రల్ సీటు కేటాయించకపోవడంపై వంగవీటి రాధా తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. ఆయన రంగా రాధా మిత్రమండలి, తన మద్దతుదారులతో వరుసగా భేటీ అవుతున్నారు. మూడు రోజుల పాటు వేచి చూసి ఆ తర్వాత నిర్ణయం తీసుకుందామని రెండు రోజుల క్రితం అనుచరులకు సూచించారు. ఈ నేపథ్యంలో పార్థసారథి మధ్యవర్థిగా వచ్చారు.

## 10 పరుగులకే 8 వికెట్లు.. కొత్త వరల్డ్ రికార్డ్

న్యూఢిల్లీ: జార్ఖండ్ స్పిన్నర్ షాబాజ్ నదీమ్ గురువారం ఓ రెండు దశాబ్దాల కిందటి వరల్డ్ రికార్డును బ్రేక్ చేశాడు. లిస్ట్ ఎ క్రికెట్లో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను నదీమ్ నమోదు చేశాడు. రాజస్థాన్తో జరిగిన విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్లో కేవలం పది పరుగులకే 8 వికెట్లు తీసుకున్నాడు. దీంతో రాజస్థాన్ 28.3 ఓవర్లలో కేవలం 73 పరుగులకు కుప్పకూలింది. నదీమ్ పది ఓవర్లలో పది పరుగులు ఇచ్చి 8 వికెట్లు పడగొట్టాడు. అందులో నాలుగు మెయిడెన్ ఓవర్లు ఉన్నాయి. ఇంతకుముందు రికార్డు కూడా ఓ ఇండియన్ లెఫ్టామ్ స్పిన్నర్ పేరు మీదే ఉండటం విశేషం. 1997లో హిమాచల్ ప్రదేశ్తో జరిగిన మ్యాచ్లో రాహుల్ సంఘ్వి 15 పరుగులు ఇచ్చి 8 వికెట్లు తీసుకున్నాడు. రాహుల్ సంఘ్వి ఇండియా తరఫున 2001లో కేవలం ఒక టెస్ట్ మ్యాచ్ మాత్రమే ఆడాడు.

## బెజవాడ దుర్గమ్మ భక్తులకు సరికొత్త ప్రసాదం



విజయవాడ: బెజవాడ దుర్గమ్మ సన్నిధికి వచ్చే భక్తులకు సరికొత్త ప్రసాదం అందనుంది. తిరుమల వెంకన్న దర్శనానికి వచ్చే భక్తులకు లడ్డూ ప్రసాదం ఇవ్వటం ప్రత్యేకత. ఏడు కొండలవాడి సన్నిధిలో ఎన్నోరకాల ప్రసాదాలు తయారవుతున్నా లడ్డూలకే ప్రాధాన్యం. ఇప్పుడు అదే కోవలో బెజవాడ దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు సైతం ప్రత్యేకమైన ప్రసాదాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. అమ్మవారికి బెల్లం, బియ్యంతో తయారుచేసిన వంటకాలు నైవేద్యంగా సమర్పించటం ఆనవాయితీ. ఇందులో భాగంగా పొంగలితో పాటు అప్పాలను నిత్యం సమర్పించే సంప్రదాయం ఉంది. అప్పాలను ప్రసాదం రూపంలో భక్తులకు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ఇటీవల జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ విషయంపై తీర్మానించారు. ప్రస్తుతం దుర్గగుడికి వచ్చే భక్తులకు పులిహోరను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. పులిహోర స్థానంలో అప్పాలను పంపిణీ చేయాలని దుర్గగుడి అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు అక్టోబరు 10 నుంచి జరిగే దసరా ఉత్సవాల నుంచి ఈ ప్రసాద వితరణకు శ్రీకారం చుట్టనున్నారు. అమ్మవారి దర్శనానికి సాధారణ రోజుల్లో 25వేల మంది, శుక్ర, ఆదివారాల్లో అయితే సుమారు 40వేల నుంచి 50వేల మంది భక్తులు వస్తుంటారు. ఒక్కో అప్పం తయారీకి నాలుగు రూపాయల చొప్పున ఖర్చవుతుంది. ఈ లెక్కన ఏడాది మొత్తానికి రూ.3 కోట్లు బడ్జెట్ అవసరమవుతుందని అధికారులు తేల్చారు. అప్పాలను తయారు చేసేందుకు ప్రత్యేకంగా వంటగది ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. అమ్మవారికి ప్రసాదాలు తయారు చేసే వంటస్వాములతోనే వీటిని తయారు చేయించనున్నారు.

## లైంగిక వేధింపుల ఘటనలను సంచలనం చేయొద్దు

న్యూఢిల్లీ: బిహార్ వసతి గృహాల్లో వెలుగుల్లోకి వచ్చిన లైంగిక వేధింపులు ఘటనలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించాయి. వాటికి సంబంధించి సుప్రీం తాజా ఓ తీర్పు వెలువరించింది. బిహార్ వసతి గృహాల్లో జరిగిన దారుణాలపై వార్తలు రాయొద్దంటూ విధించిన నిషేధాన్ని కోర్టు ఎత్తివేసింది. ఇలాంటి కేసుల విషయంలో ఎటువంటి సంచలనాలకు తావివొద్దంటూ మీడియాను కోరింది.ఈ నిషేధంపై నివేదితా ఝా అనే పాత్రికేయురాలు సుప్రీంలో సవాలు చేశారు. ఆమె తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. బిహార్లో జరిగిన ఘటనలను బయటకు తీసుకురావడానికి మీడియానే కృషి చేసిందని అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు.

## వైయస్ జగన్ దృష్టికి ప్రజా సమస్యలను తీసుకు వెళ్తున్న కొండా రాజీవ్ గాంధీ



విశాఖపట్నం : దక్షిణ నియోజకవర్గం లోని వెంకటేశ్వర మెట్ట భూముల సమస్యను ప్రజా సంకల్పయాత్ర లో ఉన్న ప్రతిపక్ష నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం యువజన అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ. విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 28 వార్డ్ ప్రాంతంలో వెంకటేశ్వర మెట్ట భూముల సమస్య 2003వ సంవత్సరం నుండి అక్కడి నివాసముంటున్న టువంటి ప్రజలను ఎన్నో ఇక్కట్లు పాలు చేస్తుంది. నిజానికి 1930 నుండి ఆ ప్రాంతంలో భూములు కొనుగోలు అమ్మకాలు జరగటం మొదలయ్యాయి ఆ ప్రాంత పూర్వీకులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు తర్వాత ఆలయాన్ని 1971లో ఎండోమెంట్ వారి హ్యాండోవర్ చేసుకున్నారు అయితే హఠాత్తుగా 2003లో ఈ భూముల మీద ఎటువంటి అమ్మకాలు కొనుగోళ్లు జరగకూడదు అని చెప్పి రిజిస్ట్రేషన్ శాఖ వారికి ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నోటీసులు జారీ చేసింది అప్పటినుండి ఆ భూములు పిల్లల చదువులు గాని ఆరోగ్య అవసరాల నిమిత్తం కూడా అమ్ముకుందామంటే దానికి వీలు పడకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి గారు ఈ సమస్యను తీర్చే క్రమంలో అనుకోకుండా ప్రమాదవశాత్తు స్వర్గస్తులు అవడంతో అప్పటి నుండి ఇప్పటిదాకా ఈ సమస్య పైన పట్టించుకునే నాథుడే కరువయ్యాడు, మళ్లీ ఇన్నాళ్లకి ప్రజా సంకల్ప యాత్ర చేస్తున్న ప్రజా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లగా త్వరలో ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం రాబోతుందని వచ్చిన వెనువెంటనే ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపి న్యాయం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని కలిసిన వారిలో గౌరీ సేవా సంఘం మాజీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, ఎం.రమేష్ తదితరులు ఉన్నారు.

## వేడుకగా వినాయక నిమర్జన ...



విశాఖపట్నం, : సీతమ్మధార తహశీల్దార్ అర్బన్ కార్యాలయంలో వినాయక నిమర్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా పూజాకార్యక్రమాలు నిర్వహించి అనంతరం ర్యాలీగా బయల్దేరి వినాయక విగ్రహాన్ని బీచ్ లో నిమర్జన చేశారు. ఈ కార్య క్రమం లో తహశీల్దార్ ఈశ్వర్ రావు. డిప్యూటీ తహశీల్దార్ పాత్రుడు, అర్ .ఐ . గణేష్, ఛైతన్య వి.అర్.ఒలు, విఅర్ఏ.ఖాదర్, రవి, శ్రీను .సిబ్బంది పాల్గున్నారు.

## జనసేనలోకి.. చదలవాడ ?



విజయవాడ : టీటీడీ మాజీ చైర్మన్, టీడీపీ నేత చదలవాడ కృష్ణమూర్తి జనసేనలోకి చేరబోతున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. జనసేన అధిపతి పవన్ కల్యాణ్తో చదలవాడ సుదీర్ఘ సమావేశం నేపథ్యంలో ఈ ఊహాగానాలు రేగాయి. తిరుపతి నుంచి ఎమ్మెల్యేగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలనేది చదలవాడ కోరికగా తెలుస్తోంది. ఈ విషయంలో ఆయన తెలుగుదేశం అధినేత చంద్రబాబునే ముందుగా సంప్రదించారట. అయితే వచ్చేసారి టికెట్ విషయంలో బాబు భరోసాను ఇవ్వలేదని సమాచారం. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అవకాశం లభిస్తుందని కూడా చదలవాడ ప్రయత్నాలు సాగించినట్టుగా తెలుస్తోంది. అయితే తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ చార్జిగా భూమన కరుణాకర్ రెడ్డి ఉన్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నుంచి కూడా టికెట్ విషయంలో భరోసా లభించలేదట. ఈ నేపథ్యంలో చదలవాడ చూపు జనసేన మీదకు మళ్లిందని సమాచారం. పవన్ కల్యాణ్తో చదలవాడ సుదీర్ఘంగా చర్చించినట్టుగా తెలుస్తోంది. సామాజికవర్గం రీత్యా చదలవాడ బలిజ. తిరుపతి నియోజకవర్గం పరిధిలో ఈ సామాజివర్గీయుల జనాభా గట్టిగానే ఉంది. 20009లో ఈ నియోజకవర్గం నుంచి చిరంజీవి పోటీ చేసి నెగ్గారు. అయితే ఆయన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి, రాజ్యసభకు వెళ్లడంతో తిరుపతి ఎమ్మెల్యే సీటు కు ఉప ఎన్నిక వచ్చింది. అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో వైకాపా తరఫున భూమన విజయం సాధించారు. గత ఎన్నికల్లో ఈ సీట్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యే మరణించడంతో ఉప ఎన్నిక వచ్చింది. ఆ ఎన్నికలో వైసీపీ పోటీ పెట్టలేదు. తెలుగుదేశం పార్టీ తరఫున సుగుణమ్మ విజయం సాధించారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com